

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 198 | ది. 12-10-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 198 | Date : 12-10-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


## ఉప ముఖ్యమంత్రిని కలిసిన నవీన్ యాదవ్



**హైదరాబాద్,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కు ఉప ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగరవేయాలని ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

## అన్నపర్రు బీసీ హస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- మంత్రి, అధికారులతో మాట్లాడిన సీఎం
- ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం



**అమరావతి, అక్టోబరు 11 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు బీసీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సవిత, అధికారులతో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. విద్యార్థుల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 24 మంది విద్యార్థులు ఉన్నారని.. వీరిలో ఒక విద్యార్థికి ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో ఐసీయూలో ఉంచి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. పెదనందిపాడు వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారిలో ఇద్దరు మినహా అందరిని డిశ్చార్జ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని సీఎం అడిగారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి తెలిపారు. ఐసీయూలో ఉన్న ఓ విద్యార్థికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని... అయితే నిపుణుల సూచనలతో ఆ విద్యార్థిని మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా మెరుగైన తర్వాతే ఆస్పత్రి నుంచి డిశ్చార్చ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్నపర్రు హాస్టల్లోని సౌకర్యాలు, ఆహారంలో నాణ్యత, మంచి నీటి సరఫరా వంటి అంశాలపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం అన్నపర్రు గ్రామంతో సహా హస్టల్లో శానిటేషన్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. ఫుడ్ పాయిజన్ వల్ల ఈ ఘటన జరిగిందని వైద్యులు ప్రాథమికంగా చెప్పారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నీటి, ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబుకు పంపామని మంత్రి సవిత సీఎం దృష్టికి తెచ్చారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని మంత్రి, అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేలా తాము చర్యలు తీసుకుంటున్నామని సీఎం భరోసా ఇచ్చారు.

## భారతీయ ధర్మం, సంస్కృతి.. స్త్రీ ఔన్నత్యాన్ని చాటుతాయి..

‘ఆమె సూర్యుడిని కబళించింది’ పుస్తకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- పుస్తకాలు చదవడం వల్ల మానసిక దృఢత్వం ఏర్పడుతుంది
- మహిళల శక్తిని చాటి చెప్పిన పుస్తకం “ఆమె సూర్యుడిని కబళించింది
- నేను వామపక్షవాద పుస్తకాలు, జాతీయ వాదం గురించి చెప్పే పుస్తకాలనూ చదువుతాను
- మహిళ సాధికారత విషయంలో లక్ష్మీ ముర్డేశ్వర్ పురి మార్గం అనుసరణీయం





**విజయవాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ‘స్త్రీ శక్తి అసమాన్యమైనది. అనుకుంటే సూర్యుడిని సైతం మింగేయగలిగేంత అమోఘమైన శక్తి. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ధర్మం మహిళలకు ఇచ్చే స్థానం అత్యున్నతమైనది. నాకు పుస్తకాలు చదవడం చిన్నప్పటి నుంచి అలవాటు. మొదటిగా నాకు మా అమ్మ గారు బుచ్చిబాబు రాసిన ‘చివరకు మిగిలేది’ అనే పుస్తకం ఇచ్చారు. ఆమె సూర్యుడిని కబళించింది అనే పుస్తకం రాసిన శ్రీమతి లక్ష్మీ ముర్డేశ్వర్ పురి గారు అత్యున్నత పదవులు నిర్వహించి, మరో వైపు పుస్తక రచన చేయడం గొప్ప విషయం’ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రశంసించారు. శ్రీమతి లక్ష్మీ ముర్డేశ్వర్ పురి గారి లాంటి ఎందరో ఉన్నతమైన నారీమణుల ఆలోచన మహిళా సాధికారతకు అద్దంపడుతుందన్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లివారి కళాక్షేత్రంలో జరిగిన ‘ఆమె సూర్యుడిని కబళించింది’ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు. శ్రీమతి లక్ష్మీ ముర్డేశ్వర్ పురి గారు రచించిన నవల తెలుగు అనువాద రూపం ‘ఆమె సూర్యుడిని కబళించింది’. తెలుగులో సీనియర్ జర్నలిస్ట్ శ్రీ ఎ.కృష్ణారావు గారు అనువదించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... “పుస్తక పఠనం మానసిక బలాన్ని పెంచుతుంది. విశాలమైన, విస్తృతమైన ఆలోచనలను పెంపొందిస్తుంది. మానసిక పరిపక్వత మనలో పెరగడానికి సామాజిక అంశాలపై మనదైన అవగాహన పెంచుకోవడానికి పుస్తకాలు చదవడం తప్పనిసరి. నేను తరచూ విభిన్నమైన పుస్తకాలను చదువుతాను. ఇప్పుడు కారులో వస్తూ వనవాసి అనే పుస్తకం మరోసారి చదివాను. 1914, 1920ల కాలంలో కోల్ కతలోని పరిస్థితి సామాజిక అంశాలను వనవాసిలో చక్కగా చర్చిస్తారు. ఒక్కో పుస్తకంలో ఒక్కో రకమైన అంశం జీవితం దాగి ఉంటాయి. మన మెదడు చురుకుగా పని చేయడానికి, కొత్తగా ఆలోచించడానికి కూడా పుస్తకాలు ఉపయోగపడతాయి. శ్రీమతి లక్ష్మీ పురి గారు రాసిన పుస్తకంలో స్త్రీని అత్యంత శక్తిమంతమైన మనిషిగా చూపడం ఆమె ఉన్నతికి నిదర్శనం.

**నేను లెఫ్టిస్టూ కాదు.. రైటిస్టూ కాదు..** నన్ను చాలా మంది లెఫ్ట్ భావాలు వదిలేసిన వ్యక్తిగా ప్రస్తావిస్తారు. నేనెప్పుడూ లెఫ్టిస్టు కాదు... రైటిస్టూ కాదు.. నేను ఎప్పుడూ ఒకేలా ఉన్నాను. ఆలోచిస్తాను. వామపక్షవాదులు రాసిన పుస్తకాలు చదవడంతోపాటు, వారితో పరిచయాలు ఉన్నాయి. అలాగే జాతీయవాద భావాలు ఉన్న పుస్తకాలు కూడా నేను చదువుతాను. భారతీయ సంస్కృతి ధర్మం గురించి తెలుసుకుంటాను. దేశ భక్తి విషయంలో నాకు స్పష్టమైన అభిప్రాయం ఉంది. బయటకు వెళ్లినప్పుడు కూడా విభిన్న రకాల పుస్తకాలను వెతుకుతాను. ప్రతి పుస్తకం విలువైనదే. దేశభక్తి మనకు పుట్టుకతోనే రావాలని కోరుకుంటాను.

**ఆధునిక భారత మహిళా శక్తికి ప్రతిరూపం ఈ పుస్తకం..** శ్రీమతి లక్ష్మీ పురి గారు రాసిన ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకం భారతీయ మహిళల శక్తిని చాటి చెబుతుంది. ఈ పుస్తకంలో మాలతి అనే పాత్రను వర్ణించడం, ఆ పాత్రను బలంగా ముందుకు తీసుకువెళ్లడంలో శ్రీమతి లక్ష్మీ పురి గారి రచనా శక్తి గొప్పగా అనిపిస్తుంది. చదివించేలా ఆమె రచనా శైలి ఉంటుంది. అందరిలో ఉత్సుకతను రేపేలా పుస్తకానికి పేరు పెట్టడం విశేషం. భారతీయ వ్యవస్థ పూర్తిగా మాతృస్వామ్య వ్యవస్థ. భారతీయులు స్త్రీని గౌరవించుకోవడంలో, ఆమెను పూజించడం గొప్పగా భావిస్తారు. పుస్తకంలో మొదటగా పీకా అనే యువకుడు మాలతి, కమలలను ఏడిపిస్తూ ఉండడం, దానికి బలంగా మాలతి స్పందించడంతో మొదలై.. ఆమె శక్తి మరింత పెంపొందేలా పుస్తక రచనను తీసుకువెళ్లారు. ఇది ప్రతి ఒక్కరు చదవాల్సిన పుస్తకం.

**నేను దుర్గాదేవిని పూజిస్తాను..** అన్ని శక్తులకు మూలం దుర్గాదేవి. నేను దుర్గాదేవి ఆరాధకుడిని. పోరాటానికి ప్రతీక. భారతీయులు స్త్రీకి ఎంతటి గౌరవం ఇస్తారంటే ప్రతి దేవుని పేరు ముందు అమ్మవారి పేరును ఉంచుతారు. భాండాసురుడు అనే రాక్షసుడిని దేవతలెవరూ సంహరించలేని సమయంలో శ్రీ లలితా - 8లో


## టాప్ 100లో ఆరుగురు తెలుగు కుబేరులు



**న్యూఢిల్లీ ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** దేశంలోని అత్యంత ధనవంతులైన 100 మంది వ్యక్తుల జాబితాను “ఫోర్బ్స్ ఇండియా” విడుదల చేసింది. ఊహించినట్టుగానే ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ అంబానీ రూ .9.32 లక్షల కోట్ల సంపదతో అగ్రస్థానంలో నిలిచారు.

**ఆరుగురు తెలుగువారు..** ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో ఆరుగురు తెలుగు పారిశ్రామికవేత్తలు స్థానం సంపాదించడం విశేషం. వీరిలో దివీస్ ల్యాబొరేటరీస్ అధినేత మురళి దివి రూ. 88,800 కోట్ల సంపదతో జాతీయ స్థాయిలో 25వ ర్యాంకు, తెలుగువారిలో అగ్రస్థానాన్ని సంపాదించారు. మేఘా ఇంజనీరింగ్ అధిపతులు పీపీ రెడ్డి, పీవీ కృష్ణా రెడ్డి 70వ స్థానంలో, జీఎంఆర్ గ్రూప్ అధినేత గ్రంథి మల్లికార్జున రావు 83వ ర్యాంకు, అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకులు ప్రతాప్ సి.రెడ్డి 86వ స్థానం, హెటిరో గ్రూప్ చైర్మన్ బి.పార్థసారథి రెడ్డి 89వ ర్యాంకు, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ అధినేత కె.సతీష్ రెడ్డి 91వ స్థానంలో నిలిచారు.

## కల్తీ మద్యం, పీపీపీ కాలేజీల వ్యవహారంలో వైసీపీ దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు విమర్శలు



**అమరావతి,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ప్రతీ కుటుంబానికి మెరుగైన ఆదాయం, జీవనోపాధి కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ–వన్ ఎంట్రప్రెన్యూర్ విధానంలో భాగంగా ప్రతీ ఇంటా చిరు వ్యాపారమో చిరు పరిశ్రమనో స్థాపించేలా పని చేస్తున్నామని సీఎం వెల్లడించారు. శనివారం నెల్లూరులోని మైపాడు గేట్ వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను సీఎం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.7 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా ఈ దుకాణాలను - 7లో

## జగన్ కుమార్తె పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం, కీలక చర్చలు..!?



**కడప, అక్టోబరు 11 (వార్తాప్రభ) :** వైఎస్సార్ ఫ్యామిలీ నుంచి మూడో తరం పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధమైంది. ఇప్పటికే షర్మిల కుమారుడు రాజారెడ్డి రాజకీయ ఎంట్రీ పైన సంకేతాలు ఇచ్చారు. కాగా.. మారుతున్న పరిస్థితులు.. భవిష్యత్ ఆలోచనలతో జగన్ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ పైన పార్టీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రస్తుతం జగన్ దంపతులు లండన్ పర్యటనలో ఉన్నారు.. జగన్ ఇద్దరు కుమార్తె లు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఉన్నత విద్య.. ఉద్యోగాల్లో స్థిర పడ్డారు. కాగా, ఇప్పుడు జగన్ కుమార్తె ఎంట్రీ పైన పార్టీలో కొత్త చర్చ మొదలైంది.

**వారసురాలి ఎంట్రీ..** వైఎస్సార్ బిడ్డలుగా జగన్ – షర్మిల ఇద్దరూ రాజకీయాల్లో ఉన్నారు. తండ్రి మరణం తరువాత అనేక రాజకీయ ఆటు పోట్లు ఎదుర్కొన్న జగన్ అయిదేళ్లు సీఎంగా పని చేసారు. 2024 ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. కాగా.. జగన్ తో విభేదించిన షర్మిల తొలుత తెలంగాణలో పార్టీ ఏర్పాటు చేసి ఆ తరువాత కాంగ్రెస్ లో చేరి ఏపీలో పీసీసీ చీఫ్ అయ్యారు. జగన్ లక్ష్యంగా షర్మిల తన రాజకీయం కొనసాగిస్తున్నారు. షర్మిల కుమారుడు రాజారెడ్డి సైతం త్వరలో రాజకీయ ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్దమైనట్లు కనిపిస్తోంది. జగన్ తల్లి విజయమ్మ సైతం ఎక్కువగా షర్మిలతో ఉంటున్నారు. కాగా, జగన్ మొత్తంగా పార్టీ వ్యవహారాలను చూసుకోవాల్సి వస్తోంది. సీనియర్ నేతలు ఉన్నా.. పార్టీకి జగన్ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు.

**కీలక సమీకరణాలు..** జగన్ సతీమణి భారతి ఎన్నికల సమయంలో మినహా రాజకీయ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు. గతంలో షర్మిల, విజయమ్మ వైసీపీ కోసం... జగన్ కు మద్దతుగా నిలిచారు. ఇప్పుడు వారు దూరంగా ఉన్నారు. ఈ సమయంలో భవిష్యత్ అవసరాల కోసం జగన్ కుమార్తె రాజకీయ ఎంట్రీ ఇవ్వనున్నారని పార్టీలో చర్చ జరుగుతోంది. జగన్ రాజకీయాలతో సంబంధం లేకుండా ఇద్దరు కుమార్తెలు లండన్ లో చదువుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు.. సీఎంగా జగన్ ప్రమాణ స్వీకార వేళ మాత్రమే ఆ ఇద్దరూ అందరి ముందుకు వచ్చారు. జగన్ పెద్ద కుమార్తె హర్షా రెడ్డి ఫ్రాన్స్ లో ఎంబీఏ పూర్తి చేసారు. ప్రస్తుతం లండన్ లో ఉంటున్నారు. చిన్న కుమార్తె వర్షా రెడ్డి నోస్టర్ డాం యూనివర్సిటీలో - 8లో

## కల్తీ మద్యం నివారణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం

- కాసుల కక్కుర్తితో కల్తీకి తెరలేపిందే జగన్ రెడ్డి
- అంతర్జాతీయ బ్రాండ్లు రద్దు చేసి కల్తీ బ్రాండ్లు తీసుకొచ్చింది జగనే
- ఎన్ ఫోర్స్ మెంట్ సరైన పనితీరుతోనే కల్తీ మద్యం పట్టుకున్నాం
- శవ రాజకీయం కోసమే కల్తీ మద్యం ఆరోపణలు
- ప్రజలే బాటిల్ స్టేటస్ తెలుసుకునేలా యాప్ తీసుకొస్తున్నాం
- కల్తీ మద్యం కేసులో ఎవరున్నా, ఎంతటి వారున్నా వదిలిపెట్టం
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కల్తీ మద్యం గురించి వైసీపీ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మొకలకలచెరువులో కల్తీ మద్యం దొరకడం వాస్తవం. ఆ కేసును క్షుణ్ణంగా విచారిస్తున్నాం. 23 మంది నిందితులుగా గుర్తించాం. 14 మందిని ఇప్పటికే అరెస్టు చేశాం. ప్రధాన సూత్రధారి జనార్ధన్ రావును కూడా గన్నవరం విమానాశ్రయంలో అరెస్టు చేశాం. భవానీపురంలో మరో కేసును గుర్తించాం. అక్కడ 12 మందిని నిందితులుగా గుర్తించి 5 గురిని అరెస్ట్ చేశాం. నలుగురికి పీటీ వారెంట్ ఇచ్చాం. జయచంద్రారెడ్డి పాత్ర కూడా ఉందని తేలింది. అందుకే అతని కోసం గాలిస్తున్నాం. ఈ స్కాం మొత్తాన్ని నాలుగు టీములుగా విడిపోయి కేసు విచారణ చేస్తున్నాం. హైదరాబాద్, బెంగళూరు సహా పలు ప్రాంతాల్లో ఆయా బృందాలు తిరిగి నిందితులను గుర్తించే పనిలో ఉన్నాయి. జయచంద్రారెడ్డి కల్తీ మద్యం కేసులో ఉన్నాడని తెలియగానే తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేశాం. తెనాలికి చెందిన వైసీపీ బూత్ కన్వీనర్ ఇదే స్కాంలో ఉంటే ఎందుకు సస్పెండ్ చేయలేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, మల్లాది విష్ణు లాంటి వారు తమ కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు తీశారు. వారిని సస్పెండ్ చేయకపోగా పదవులివ్వడమే జగన్ రెడ్డి నైతికతా అని ప్రశ్నించారు. కల్తీ మద్యాన్ని ప్రజలెవరైనా గుర్తించే విధంగా APTATS యాప్ రూపొందించాం. బాటిల్ పై ఉండే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్‌కు చెందిన ప్రతి సమాచారం తెలుసుకోవచ్చు. తయారైన చోటు, బ్యాచ్, డిపో, ఏ షాపుకు చేరింది అనే ప్రతి వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. కల్తీ వ్యాపారం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోం. ఒక బాటిల్ వస్తే అది ఎక్కడ తయారైంది, ఏ షాపుకు చేరిందనే ప్రతి వివరాలు ట్రాక్ చేస్తున్నాం. గత ఐదేళ్లు ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని జగన్ రెడ్డి నాశనం చేశారు. కూటమి వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేశాం. ఎక్సైజ్ శాఖ మెరుగైన పనితీరు కారణంగానే ఈ రెండు చోట్ల కల్తీ మద్యాన్ని గుర్తించాం సేల్స్ ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం కారణంగానే ఈ రోజు ఈ స్కాం బయటపడింది. గత ఐదేళ్లు.. సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణా చాలా ఎక్కువగా ఉండేది. పొరుగు రాష్ట్రాల కంటే ఇక్కడ ఎక్కువ ధరలు ఉండడంతో.. అక్రమంగా రవాణా చేశారు. నేడు ధరలు సమానం చేయడంతో పాటుగా, క్వాలిటీ మద్యాన్ని అందించడంతో అక్రమ రవాణా దాదాపు నిర్మూలించాం. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లో ఈఎన్ఏ, రెక్టిఫైడ్ స్పిరిట్ అమల్లో ఉంది. కానీ, మన రాష్ట్రంలో ఇలాంటి కల్తీ లేకుండా చూస్తున్నాం. నవోదయం 2.0 ద్వారా నాటు సారాను పూర్తిగా నిర్మూలించాం. 21 జిల్లాలను ఇప్పటికే సారా రహిత జిల్లాలుగా మార్చాం. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ప్రతి బాటిల్‌ను 13 సార్లు పరీక్షిస్తున్నాం. డిపోల నుండి షాపులకు చేరిన తర్వాత కూడా పరీక్షిస్తున్నాం. అత్యంత పారదర్శకంగా మద్యం విధానాన్ని అమలు చేస్తూ, ప్రజల కోసం పని చేస్తుంటే.. జగన్ రెడ్డి ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నాడు. గత ఐదేళ్లు ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా పారదర్శకంగా మద్యం అమ్మామని చెబుతున్నారు. అప్పటి వరకు ఉన్న మల్టీ నేషనల్ బ్రాండ్లు 2019 తర్వాత రాష్ట్రంలో ఎందుకు లేకుండా పోయాయి.? ప్రపంచంలో ఎక్కడా కనీ వినీ ఎరుగని బ్రాండ్లు ఎలా వచ్చాయి? ప్రభుత్వ షాపుల పేరుతో తన వారికి ప్రభుత్వ ఖజానాను దోచిపెట్టారు. రవాణా మొత్తాన్ని తమ వారి చేతుల్లో పెట్టారు. రాష్ట్రంలోని మద్యం వ్యాపారం మొత్తాన్ని సిండికేట్ చేసిన జగన్ రెడ్డి మద్యం గురించి మాట్లాడడం హాస్యాస్పదం. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు హరించి, జైలుకు వెళ్లి వచ్చినోళ్లు ఇప్పుడు ఏదో జరిగిపోయిందని రాద్ధాంతం చేస్తున్నారు. చేయాల్సిన అరాచకాలు, అకృత్యాలు చేసి సుద్దపూసల్లా మాట్లాడుతున్నారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం కారణంగా 27 మందిని చంపేశారు. పోయినోళ్లు పోయారు అని అవహేళన చేశారు. అలాంటి వాళ్లు కూడా ఇప్పుడు నీతులు చెబుతుంటే నవ్వొస్తోంది. ప్రతి నాలుగు బాటిళ్లలో ఒకటి కల్తీ అని - 8లో

## రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది

- భారతదేశం బలమైన భవిష్యత్తు రైతు చేతుల్లోనే ఉంది
- ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రోటీన్ అవసరాలను తీర్చడంలో భారతదేశం కీలక పాత్ర పోషించనుంది
- పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాని మోదీ లక్ష్యం
- ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీఎం ధన్ ధాన్య యోజన - పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రారంభంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి





**గుంటూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని , కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కార్ రైతులకు మేలు చేసే కార్యక్రమాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం గుంటూరు లాంలోని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కృష్ణా అడిటోరియంలో న్యూఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్రమోదీ పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజన మరియు పప్పు ధాన్య ఆత్మ నిర్భరత మిషన్ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య యోజన రైతుల ఆర్థిక శక్తివంతతకు దారితీస్తుందని, పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రోటీన్ భద్రతలో స్వయం సమృద్ధి దిశగా పెద్ద అడుగు అని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా రూ. 42,000 కోట్లు విలువైన వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక తదితర అనుబంధ రంగాలకు చెందిన ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజన ద్వారా దేశంలో 100 జిల్లాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి రైతులకు కేంద్ర ప్రభుత్వం 30 పథకాల ద్వారా - 8లో

## అప్పన వీడు హైస్కూల్ కు క్రీడా దుస్తులు బహుకరణ



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుల తోట పుష్పావతి అధ్యక్షతన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు గారపాటి విజయకుమార్ చౌదరి మరియు లక్ష్మీ దంపతులు సౌజన్యంతో క్రీడా దుస్తులు అందించారు. దాత విజయకుమార్ చౌదరి మాట్లాడుతూ స్థానిక వ్యాయామ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావుకి విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రధానోపాధ్యాయిని పుష్పావతి మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు క్రీడల్లో మంచిగా రాణించాలని సూచించారు. దాత విజయకుమార్ చౌదరి దంపతులను పి ఎంసి చైర్మన్ మూగంటి లక్ష్మిదుర్గ, ప్రధానోపాధ్యాయులకు పుష్పవతి అభినందించారు.

## ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు అధికారులు




**విస్సన్నపేట,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రైతు సేవా కేంద్రంలో ధన ధాన్య కృషి యోజన లైవ్ ప్రోగ్రాం లో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. రైతులు ఎంపీడీవో చిన్న రాట్నాలు,ఈవో హరికృష్ణ కుమార్, పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 దాసరి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి ఉపాలయానికి నాలుగు లక్షల రూపాయలు విరాళం



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల మల్లికార్జున స్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతనముగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణంలో భాగంగా వినాయక స్వామి ఉపాలయానికి సీతారాంపురం గ్రామ వాస్తవ్యులు అయ్యప్ప స్వామి భక్తులు శ్రీ పొట్ల వెంకటేశ్వరరావు స్వామి శ్రీమతి కీర్తిశేషులు శ్రీ పొట్ల కనకదుర్గ జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీ పొట్ల నవీన్, స్వప్న దంపతులు శ్రీ పొట్ల ప్రవీణ్, శ్రీ లక్ష్మి షాలిని దంపతులు, శ్రీ పొట్ల మోక్షజ్ఞ సాయి 400000/ (అక్షరాల నాలుగు లక్షల రూపాయలు) విరాళంగా అందించారు. వారిని వారి కుటుంబాలను శ్రీ అయ్యప్ప స్వామి ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ తరపున వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## లేళ్ళ గురువు పి ఎ సి ఎస్ అధ్యక్షునిగా గుడివాడ వెంకటరావు



**పెడన,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం లేళ్ళ గరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఏసిఎస్ ) అధ్యక్షునిగా గుడివాడ వెంకటరావు నియమితులయ్యారు. గండ్రం గ్రామానికి చెందిన వెంకటరావు నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించగా తనను ఈ పదవిలో నియమించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రైతులకు సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కాకుమాను వెంకట వేణుకు నేషనల్ ఎచీవర్స్ అవార్డ్2025కు ఎంపిక




**అమరావతి/విశాఖపట్నం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** బెంగళూరులో అక్టోబర్ 13 వ తారీకున గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ వారు నిర్వహించే నేషనల్ ఎచీవర్స్ అవార్డ్స్ 25 కు ప్రముఖ ఎడిటర్ అండ్ పబ్లిషర్, ఆర్టీఏ యాక్టివిస్ట్, మరియు విభిన్న సామాజిక సేవా సంస్థల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకట వేణు కాకుమానుకు ప్రింట్ మీడియా విభాగం నుండి జాతీయస్థాయిలో బెస్ట్ ఎచీవర్ అవార్డు2025ను ప్రింట్ మీడియా జర్నలిజం నుండి ఎంపిక చేశారు.వేణు ఈ అవార్డును అక్టోబర్ 13 వ తారీకు బెంగుళూరులో రవీంద్ర కళాక్షేత్ర టౌన్ హాల్ నందు అందుకోనున్నారు. ఈ నేషనల్ ఎచీవర్స్ అవార్డు 20 25 ప్రకటించిన సందర్భంగా డాక్టర్ కాకుమాను వెంకట వేణు మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులకు, మరియు అందరికీ దసరా,దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ అవార్డును నా సోదరా సహోదరుల పాత్రికేయ మిత్రులకు అంకితం చేస్తున్నా అన్నారు.రాబోయే కాలంలో మీడియా రంగంలో తనపై ఉన్న/ ఉంచిన నమ్మకాన్ని వమ్ముకానివ్వకుండా జర్నలిజం వ్యవస్థలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న వివిధ హోదాలలో ఉన్న జర్నలిస్టుల యొక్క సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. "జాతీయ సాధకుల అవార్డు 2025"కు ఎంపిక చేసిన గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ బెంగళూరు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చేనేత కార్మికులతో మంత్రి సుభాష్ చర్చలు సఫలం

● మంత్రి హామీతో దీక్ష విరమించిన అంగర చేనేత కార్మికులు ● సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా ● చేనేత రంగానికి పూర్వవైభవం తెస్తాం ● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్





**కపిలేశ్వరపురం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామంలో గల శ్రీ గణపతి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీతో దీక్ష విరమించారు. మంత్రి సుభాష్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుతో కలిసి శనివారం దీక్షా శిబిరం వద్దకు వెళ్లి చేనేత సంఘాల నాయకులు, సభ్యులుతో చేపట్టిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో గత 13 రోజులుగా దీక్ష చేస్తున్నవారికి మంత్రి సుభాష్ నిమ్మరసం ఇచ్చి దీక్ష ముగింపు చేశారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి తమకు రావలసిన 3 కోట్ల 85 లక్షలు రూపాయలు బకాయిలు కోసం 13 రోజులుగా రిలే నిరసన దీక్షలు చేపట్టిన నేపథ్యంలో మంత్రి సుభాష్ వారితో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ చేనేత కార్మికుల సమస్యలు సావధానంగా విని, అనంతరం మాట్లాడుతూ నెల రోజుల్లో చేనేత సహకార సంఘంకు ఇవ్వాల్సిన బకాయిలు విడుదలకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గత వై ఎస్ ఆర్ సీపీ ప్రభుత్వం హయంలో రాష్ట్ర వ్యాప్తంగా చేనేత సహకార సంఘాలకు ఇవ్వాల్సిన బకాయిలు నేడు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి గుదిబండగా మారాయని మంత్రి సుభాష్ కార్మికులకు వివరించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను గాలికి వదిలేసింది అన్నారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇవ్వాల్సిన నిధులు, బకాయిలు విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి విడుదల చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికలలో మగ్గం నేత కార్మికులుకు ఏడాదికి రూ. 25 వేలు రూపాయలు చొప్పున చెల్లించేందుకు ఇచ్చిన హామీ డిసెంబర్ నెల ఆఖరుకు లోగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఆర్ టి సి జోన్ మాజీ చైర్మన్ నెక్కంటి బాలకృష్ణ, బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, అడబాల సత్య నారాయణ, నామాల శ్రీనువాస్ రావు, ఛాత్రాతి జానకి రామయ్య, తదితరులు నేతన్నలకు సంఘిభావం తెలుపగా...ఈ చర్చల్లో బండారు కొండయ్య, బాలా వీరభద్రు, ఉండారు సత్యనారాయణ, శివకుమార్, పోతబత్తుల విజయ్ కుమార్, దొంతంశెట్టి సత్య ప్రకాష్, ఆదివారం పేట సర్పంచ్ నక్కిన దొరబాబు, కూటమి పార్టీ నాయకులు అల్లక రాజు, కొండా పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు జి.కొండూరు మండల కార్యవర్గం ఏకగ్రీ ఎన్నిక

● పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులుగా నెమలిపురి శ్రీనివాసరావు ● మండల ప్రధానకార్యదర్శిగా మెండు రాజ్యలక్ష్మి ● నియామక పత్రాలు అందజేసిన పి ఆర్ టి యు ● జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు




**జి.కొండూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ప్రోగ్రెసివ్ రేకగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పి ఆర్ టి యు) జి.కొండూరు మండల శాఖ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికై య్యింది.జి కొండూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో శనివారం పి ఆర్ టి యు జి.కొండూరు మండల శాఖ సమావేశం నెమలిపురి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన జి.కొండూరు మండల శాఖ కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు.పి ఆర్ టి యు జి.కొండూరు మండల శాఖ అధ్యక్షులుగా తిరిగి నెమలిపురి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల ప్రధాన కార్యదర్శిగా మెండు రాజ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షులుగా పాటిబండ్ల భాస్కరరావు, సహాధ్యక్షులుగా ఎం.రవి, కార్యదర్శులుగా పి.ఎం.స్వర్ణలత, జి.కిరణ్ కుమారి,ఏ.రమాదేవి ఎన్నికయ్యారు.అలాగే జిల్లా కౌన్సిలర్లుగా కె.శ్రీనివాసరావు బి.వి.రాజమోహన్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సోలా రాఘవ రాజు నియామక పత్రాలు అందజేశారు.అనంతరం రాఘవ రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధినేతర పనుల నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఉపాధ్యాయులను విద్యా శక్తి ప్రోగ్రామ్ నుంచి మినహాయించాలని, Visually Impaired ఉపాధ్యాయులకు ఫేషియల్ అటెండెన్స్ నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలని,2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పెన్షన్ అమలు చేయాలని, ఎం టి ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్టు పై పనిచేసే ఐఈడి ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని,ఉపాధ్యాయులకు రావలసిన అన్ని ఏరియర్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# డిబేట్ లో ఎంబిఎం జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు విజయాభేరి

● వ్యాసరచన, పెయింటింగ్ పోటీల్లో ద్వితీయ స్థానం దక్కించుకున్న విద్యార్థినులు

**మైలవరం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని బిషప్ అజరయ్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అక్టోబర్ 10వ తేదీ శుక్రవారం జిల్లా స్థాయిలో విద్యార్థినులకు డిబేట్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు హాజరైన ఎన్టీఆర్ జిల్లా,మైలవరం పట్టణంలోని ఎం బి ఎం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు అత్యంత ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రాజశేఖర్ శనివారం తెలిపారు. డిబేట్ లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నా రని,అలాగే వ్యాసరచన పోటీలలో ద్వితీయ స్థానం సాధించారని వెల్లడించారు.డిబేట్ విభాగంలో షేక్ గుల్సన్ ఆరా ప్రథమ స్థానం, వ్యాసరచన పోటీలలో పి.వర్షిని ద్వితీయ స్థానం, పెయింటింగ్ పోటీలలో షేక్ నషీమ్ ద్వితీయ స్థానం సాధించారని తెలియజేశారు.పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిను లను మండల విద్యాశాఖ అధికారులు,పాఠశాల హెచ్ ఎం, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు స్కూలు ఎస్ఎంసి చైర్మన్ మైక్ బాబురావు అభినందించారు.




## హాలిడేస్ సైతం ప్రజలలోనే - ఎంపీడీవో చిన్నా రాట్నాలు




**విస్సన్నపేట,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సెలవు రోజు సైతం ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఈవో హరికృష్ణ కుమార్ లు సూపర్ జిఎస్ టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ తగ్గుదలపై అవగాహన కల్పించారు. హెూల్ సేల్ ఫర్నిచర్ శ్రీ వాసవి ఎంటర్ప్రైజెస్ నందు కొనుగోలుదారులకు ఐదు శాతం నుండి 18% వరకు ఎలక్ట్రానిక్ సామాగ్రి అందుబాటులో ఉన్నాయని కొనుగోలు చేయవచ్చు అన్నారు. ఏజెన్సీ యజమాని శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సిక్స్ దాసరి మాధవరావు, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**తిరువూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో స్వామి వారిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన గౌరవ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అనంతరం లాయర్ వాకదాని లక్ష్మీ నారాయణ మొక్కులో భాగముగా 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

## APRSA- తిరువూరు డివిజన్ రెవిన్యూ అసోసియేషన్ ఎన్నిక



**తిరువూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ది. 11.10.2025 న జరిగిన APRSA -రెవిన్యూ అసోసియేషన్ ఎన్నికలలో తిరువూరు డివిజన్ యూనిట్ నకు ఎన్నికల అధికారి యం. ఉదయ భాస్కరరావు తహసీల్దార్ తిరువూరు వారి సమక్షంలో అందరూ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరువూరు రెవెన్యూ డివిజనల్ ప్రెసిడెంట్ గా బి. మోహన్, సీనియర్ అసిస్టెంట్, తహసీల్దార్ వారి కార్యాలయం తిరువూరు, ఉపాధ్యక్షులుగా కె.లక్ష్మి కళ్యాణి, తహసీల్దార్ విస్సన్నపేట మరియు సెక్రటరీ గా బి. శివనాగరాజు డిప్యూటీ తహసీల్దార్, ట్రెజరర్ గా యన్. అరవింద్ డిప్యూటీ తహసీల్దార్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ నకు ఎన్నికైన సభ్యులందరికి రెవిన్యూ ఉద్యోగులు అభినందనలు తెలిపినారు

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సేవలో బుల్లితెర యాక్టర్స్...



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని బుల్లితెర యాక్టర్ సిద్ధార్థ వర్మ, విష్ణు ప్రియ దంపతులు శనివారం దర్శించుకున్నారు,వీరికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం అనంతరం,వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు,బుల్లి తెర యాక్టర్ సిద్ధార్థ మాట్లాడుతూ ఎంతో విశిష్ట కలిగిన శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలియపరిచారు.

## ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

**గుంటూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** స్టార్ యూనియన్ డాయిఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌యూడీ లైఫ్) సంస్థ, "ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్" అనే కొత్త ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ఎస్‌యూడీ లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ప్రాశాంత్ శర్మ మాట్లాడుతూ ఈ ఫండ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ను అనుసరిస్తుందని, ఇది భారతదేశంలోని స్థిరమైన, మార్కెట్‌ను మించిన పనితీరు చూపే కంపెనీలను గుర్తించడానికి రూపొందించిన స్మార్ట్ బీటా బెంచ్‌మార్క్ గా నిలుస్తుందని చెప్పారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) అక్టోబర్ 6, 2025 నుండి అక్టోబర్ 24, 2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ఇండెక్స్‌లో భారతదేశంలోని అతి పెద్ద, అత్యంత లిక్విడ్ కంపెనీలలోంచి ఎంపికైన టాప్ 50 స్టాక్స్ ఉంటాయని, ఇవి తమ ఆల్ఫా స్కోర్ ఆధారంగా ఎంపిక అవుతాయన్నారు. అంటే మార్కెట్ రిస్క్‌ను సర్దుబాటు చేసిన తర్వాత కూడా మార్కెట్‌ను మించే రాబడులు అందించే సామర్థ్యాన్ని సూచిస్తుందని, ప్రతి స్టాక్ యొక్క ఇండెక్స్ వెయిటేజ్ దాని ఆల్ఫా స్కోర్ ప్రకారం నిర్ణయించబడుతుందన్నారు. "ఈ ఫండ్ ద్వారా ఇన్వెస్టర్లకు ఈక్విటీల్లో మరింత ఆలోచనాత్మక పెట్టుబడి అవకాశాన్ని అందిస్తున్నాం అన్నారు. మార్కెట్ పరిమాణాన్ని మాత్రమే కాకుండా, నిరంతరంగా మెరుగైన రాబడులు ఇచ్చిన కంపెనీల పనితీరుపై దృష్టి సారించడం దీని లక్ష్యం అని చెప్పారు. పద్ధతిగా పెట్టుబడి పెట్టడం, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ఇదే ఈ ఫండ్ సూత్రం అని, యూఎల్ఐపీ ఛార్జీలపై సున్నా శాతం జీఎస్టీ మినహాయింపు కారణంగా, పాలసీదారులు ఇప్పుడు మరింత సామర్థ్యంతోపాటు ఎక్కువ లాభ అవకాశాలను పొందగలరన్నారు" ఇండెక్స్ ప్రతి త్రైమాసికం రీబ్యాలెన్స్ అవుతుంది, మార్కెట్ పరిణామాలకు తక్షణ స్పందన ఇవ్వగలదిగా ఉంటుందన్నారు.ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ రంగాల పరిమితులు లేని వ్యూహంతో, స్థిరమైన ఆల్ఫా సాధన మరియు సమతుల్య రిస్క్ రిటర్న్ సంతులనం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మిడ్‌క్యాప్ ధోరణి మరియు హై ఆల్ఫా స్టాక్స్ పై దృష్టితో ఉన్న ఈ ఫండ్, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే పాలసీదారులకు అనువైనది అని చెప్పారు.

## నిగ్రహం లేక విగ్రహానికి నిప్పు పెట్టారు అన్న ఐక్యవేదిక పెద్దలు




**విస్సన్నపేట,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిగ్రహం లేని వాళ్ళు నిప్పు పెట్టారని దళిత ఐక్యవేదిక పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐక్యవేదిక అధ్యక్షులు మొత్తంశెట్టి శ్రీనివాసరావు సభ్యులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెలిగిన వీధిలైట్లు



**గన్నవరం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి వెళ్లిన పలు సమస్యలు గంటల వ్యవధిలోనే పరిష్కారం అవుతున్నాయి. ఇందుకు ఉదాహరణగా శుక్రవారం గన్నవరంలో జరిగిన సంఘటనను చెప్పవచ్చు. తమ బజారులో వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని ఓ విద్యార్థిని ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేసింది. ఆ విద్యార్థిని ధైర్యానికి ముగ్ధుడైన యార్లగడ్డ వెంటనే స్పందించి శనివారం సాయంత్రంలోగా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రంగంలో దిగిన పంచాయతీ సిబ్బంది శనివారం మధ్యాహ్నానికి విద్యుత్ స్తంభాలకు కొత్తగా ఎల్ఈడి వీధిలైట్లు ఏర్పాటు చేసి, సాయంత్రానికి వీదంతా పట్టపగలు మాదిరిగా కాంతివంతం చేశారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం రాత్రి గన్నవరం సివిల్ కోర్టు సమీపంలో క్రికెట్ బాక్స్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావుకు అదేవీధిలో నివసిస్తున్న ఏడవ తరగతి విద్యార్థిని ఆవుటపల్లి నాగ శ్రావణి తమ బజారులో వీధిలైట్లు లేకపోవడంతో రాత్రివేళ ట్యూషన్ కి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను తీర్చాలని వెంకటరావును కోరింది. వెంటనే స్పందించిన ఆయన తక్షణమే సమస్య పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఈవో చెన్నకేశవరావును ఆదేశించారు. శనివారం ఉదయం రంగంలోకి దిగిన పంచాయతీ సిబ్బంది సివిల్ కోర్ట్ వీధిలో బజార్ లైట్లు బిగించి సాయంత్రానికి లైట్లు వెలిగించారు తమ సమస్య పరిష్కారం కావడంతో విద్యార్థిని ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే వెంకట్రావుకు పంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి పలువురువిరాళాలు..





**పెనుగంచిప్రోలు, అక్టోబరు 11 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి కీ ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు కోరాడ సుబ్రహ్మణ్యం శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 5000 రూపాయలు శ్రీ గోపయ్య స్వామి బంగారు తలపాగా తయారుకు5,016 రూపాయలు, ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం మరియు గ్రామ వాస్తవ్యులు కర్ల వెంకట నరసయ్య శ్రీ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు 15వేల రూపాయలు గో సంరక్షణకు 10,116 రూపాయలు విరాళముగా ఆలయ ఇన్స్పెక్టర్ శశికపూర్ కు శనివారం అందజేశారు, వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు.

## శ్రీ దుర్గా దేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



దుండిగల్, అక్టోబర్ 11, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి 12వ వార్డు ఇందిరమ్మ కాలనీలోని నూతనంగా నిర్మించిన దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ శివసారి మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, ఆకుల బాబు, బీఆర్ఎస్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, వార్డు ప్రెసిడెంట్లు సగ్గిడి నర్సింగ్ రావు, శ్యామ్, మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, నాయకులు రామ్, రాజేష్, పరశురామ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు







శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (వార్తాప్రభ): మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శిల్పారామం ,పరిచయ ఆర్ట్స్ ఫౌండేషన్ మరియు గురు కళామండల్ గంగానీ ఫౌండేషన్ వారు సంయుక్త నిర్వహణ లో "కళా యాత్ర" మ్యూజిక్ మరియు డాన్స్ ఫెస్టివల్ ని నిర్వహించడం జరిగింది,జయవంత్ నాయుడు హవాయియన్ స్లయిడ్ గిటార్, ఫతేహ్ సింగ్ గంగానీ లయ యాత్ర తబలా జుగల్బందీ కార్యక్రమం జరిగింది.మరియు ఆర్తి శంకర్ శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శన ఇచ్చారు.తుమ్మేటి,భజన,తీన్తాల్గురు వందన అంశాలను సన్నిధి,శ్రేయసి,ప్రియన్షి,తన్వి, దీత్య, దియా,అలియా,ఇషితా, మోనికా,పూర్వి,నిశిత నటాషా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## వేములవాడ, రాజన్న మొక్కలు భీమేశ్వరాలయానికి మార్పు

హైదరాబాద్, అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టుచునందున భక్తుల సౌకర్యార్థం మొక్కు బడులు, ఆర్జిత సేవలకొరకై, అనగా కోడె మొక్కుబడి, అభిషేకములు, అన్నపూజ, కుంకుమపూజ, నిత్య కళ్యాణము, చండి హెరీమం, మొదలగు మొక్కు బడులు తీర్చుకొనుటకు 11.10.2025 శనివారం నుండి వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయుడ మైనది.అలాగే శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయములో (ప్రాధాన ఆలయములో ) నిత్య కైంకర్యములు, ఛత్పుకాల పూజలు, ఆలయ అర్చకులచే యధావిధిగా అంతరంగితముగా నిర్వహింపబడును.ఈ ఏర్పాట్లను భక్తులు గమనించి సహకరించగలరని వేములవాడ ఈ.ఓ ఒక ప్రకటన లో తెలిపారు..

## వనం వారి కృష్ణాపురంలో భట్టి విక్రమార్క పేరుతో ప్రత్యేక పూజలు.



మధిర అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేరుతో ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దూప దీప నైవేద్యం పథకం ఈ ఆలయానికి వర్తింప కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.పూజారి బొర్రా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సత్య సాయి ఆలయాల్లో హెూమాలు, అర్చనలు, దీపారాధనలు జరిగాయి.గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి, ఆంజనేయ స్వామి దేవాలయాల నిర్వహణ కోసం కొత్త కమిటీని ఏర్పాటు చేశారు.కమిటీ సభ్యులు నెల్లూరు గోవిందరావు, గొట్టా వీరయ్య, ముడుసు సీతారాములు, కన్నోజు అప్పారావు, బత్తుల సీతయ్యలు.దూప దీప నైవేద్యం పథకం అమలు కావడానికి సహకరించిన మల్లెల అజయ్‌ను కమిటీ సన్మానించింది.గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, బత్తుల వెంకటరావు, ఏటుకూరి వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.మహిళా భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పూజల్లో భాగమయ్యారు.పూజలతో గ్రామం మొత్తం భక్తి వాతావరణంలో మునిగిపోయింది.

# మా కష్టాలు తీర్చండి- సుజాతనగర్ ప్రజలు





భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పేరుగాంచిన మండలంగా సుజాతనగర్ నాటి నుండి నేటి వరకు రాజకీయ ఒనమాలకు అడ్డా ఉన్నదీ. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని కి అభివృద్ధి, సంక్షేమ,కార్యక్రమాలు అమలు చేయడం లో ముఖ్యముగా అధికారులు ప్రజా ప్రతినిధులు అతి నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి నుండి ఈ గ్రామానికి మండల కేంద్రానికి చేరుకోవడానికి వేరువేరుగా రోడ్ల మార్గాలు ఉన్న సంగతి తెలిసిన విషయమే. కానీ ఈ మార్గాల గుండా ఈ గ్రామాన్ని చేరుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత దయనీయంగా మారింది. కురుస్తున్న అకాల వర్షాల కారణంగా గ్రామానికి లింకు రోడ్డుగా ఉన్న రహదారి గుంతల మాయమై రైతులు వ్యాపారస్తులు గ్రామస్తులు తమ గమ్యాన్ని సరైన సమయంలో చేరుకోలేక అనేక ఇక్కట్లు పడుతున్నారు. ఈ విషయము పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు ఎటువంటి మరమ్మత్తులను చేసిన పాపాన పోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని ఈ గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ రహదారిని నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరికగా ఉంది. ప్రస్తుతం ఈ గ్రామం కొత్తగూడెం కార్పొరేషన్ లో చేరడం వల్ల కార్పొరేషన్ అధికారులు చొరవ తీసుకొని నిర్మాణ మరమ్మత్తులను చేపట్టాలని ప్రజలు మాటగా వుంది

# భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం ఉక్కు పాదం

- డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు
- కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా తరగతులు..
- ప్రమాదాల నియంత్రణ కొరకు పరిశ్రమలు కట్టుబడి ఉండాలి...
- ప్రతి కార్మికుని ప్రాణం ఎంతో విలువైంది.... కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే....






కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11, (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో పలు పరిశ్రమల ఉద్యోగులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పరిశ్రమలో ప్రతి కార్మికుడు భద్రత పట్ల శిక్షణ పొందేటట్లు యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలని ఈ తరగతుల వల్ల ప్రమాదాల నివారణ చాలావరకు తగ్గుతుందని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి పరిశ్రమ జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100% అభివృద్ధి సాధించినట్లు అవుతుందని ఆయన అన్నారు. భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని వారిపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల శిక్షణ కొరకు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ఇంటర్నెట్లో భద్రత ప్రమాణాలపై విషయాలు తెలుసుకొని సైతం క్రింది స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వచ్చని ఆయన అన్నారు.కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వారిని అభినందించారు.కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు తపస్ సాహ మాట్లాడుతూ .....నాడు చిన్న వాట్సాప్ గ్రూప్ గా ప్రారంభమైన ఈ సంస్థ నేడు వేల మందితో నడుస్తుందని నిత్యం పరిశ్రమలలో ఎదుర్కొనే సమస్యల పట్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తూ పారిశ్రామిక రంగాలలో చేసే ప్రతి ఉద్యోగులకు శిక్షణ లభించే విధంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. యాజమాన్యం భద్రత ప్రమాణాల విషయాలలో పూర్తిగా సహకరిస్తున్నాయని ఆయన అన్నారు. చిన్న చిన్న ఉద్యోగులతో ప్రారంభమైన ఈ సంస్థ చేసే ప్రతి శిక్షణా కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోభిందో %ఌ% అపిటోరియా ఫార్మా ఈ హెచ్ ఎస్ జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, బిఎస్%ఌ% బి సేఫ్టీ సిస్టమ్స్ చెన్నై రాష్ట్ర అధ్యక్షుడు బి జయ, శంకర్, గ్రాన్యూవల్స్ ఇండియా లిమిటెడ్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ మెట్లపల్లి శ్రీనివాస్,3ఎం జనరల్ మేనేజర్ ఏ సందీప్ కుమార్, వియాష్ లైఫ్ సెన్స్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాంసన్,మరియు కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) సభ్యులు ఏ సూర్య ప్రకాష్, ఈ తిరుపతి,పి రామకృష్ణ, చంద్రకాంత్, జి జగదీష్, ఏ మురళీకృష్ణ, హరిబుకీయ, తోపాటు సుమారు 72 పరిశ్రమల ప్రతినిధులు ఈ ఒకరోజు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల పరిశ్రమలలో క్రింది స్థాయి వారికి తెలియజేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో సింగరేణి పెవిలియన్ ప్రారంభం

- సింగరేణిలో లభించిన లక్షల ఏళ్ల నాటి స్టెగోడాన్ రకం ఏనుగు అవశేషాలతో ప్రత్యేక పెవిలియన్
- ప్రారంభించిన సీఎండీ ఎన్.బలరామ్, బిర్లా సైన్స్ సెంటర్ ఛైర్ పర్సన్ నిర్మల బిర్లా



హైదరాబాద్, అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తవ్వకంలో సందర్భంగా లభ్యమైన 110 లక్షల సంవత్సరాల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు, డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను పొందుపరుస్తూ బిర్లా సైన్స్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ ను శనివారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, జి.పి. బిర్లా పురావస్తు, ఖగోళ మరియు వైజ్ఞానిక సంస్థ ఛైర్‌పర్సన్ నిర్మల బిర్లా ప్రారంభించారు.నాలుగేళ్ల క్రితం రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్టు గని లో మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు, దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఇది గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని, చరిత్ర పూర్వ యుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు, విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథమైన ఆలోచనను కలిగించేందుకు విశేషమైన కృషి చేస్తున్న బిర్లా సైన్స్ సెంటర్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. దేశం కోసం బిర్లా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల మేధో శక్తిని పెంచడానికి దోహదపడుతున్నాయి. ప్రాచీన కాలంనాటి అవశేషాలతో నాటి చరిత్రను, ఖగోళ, భూగోళ పరిశోధనలు, ఆవిష్కరణలు మొదలైన వాటితో సమాజంలో, విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, దృక్పథాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమని, ఈ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఇస్రో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా, వంటి సంస్థల సరసన తాము కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బి.ఎం. బిర్లా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె.మృత్యుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలంనాటి ఒక గొప్ప చారిత్రక ఆనవాలును సింగరేణి సంస్థ భద్రపరిచి, తమకు అందించడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లభ్యమైన భారీ డైనోసర్ ఎముకలతో బిర్లా మ్యూజియంలో డైనోసార్ అస్థిపంజరాన్ని పునఃప్రతిష్టించామనీ, దాదాపు అదే కాలంలో సంచరించిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు సింగరేణి ద్వారా లభించగా వీటిని డైనోసర్ పెవిలియన్ పక్కనే ఏర్పాటు చేశామని తెలియజేశారు.

**నాటి ఏనుగు దంతాలు ఎలా దొరికాయి అంటే....** రామగుండం-1 ఏరియా పరిధిలో గోదావరి నదికి పక్కన నాలుగేళ్ల క్రితం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని క్వారీ తవ్వుతున్న సందర్భంగా పొడుగాటి కొమ్ముల మాదిరిగా ఉన్న నాలుగు శిలాజాలను గుర్తించారు. ఇవి పాతకాలం నాటి జంతు అవశేషాలుగా భావించి ఉద్యోగులు యాజమాన్యానికి తెలియజేశారు. యాజమాన్యం వారు వీటిని పరిశోధకులకు చూపించగా ఇవి సుమారు 110 లక్షల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో జీవించి, 6000 సంవత్సరాల క్రితం భూమి నుంచి అంతరించిపోయిన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలు అని గుర్తించారు. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు లేదా మూడు అడుగుల పొడవు మాత్రమే ఉంటుండగా, నాటి ఏనుగు దంతాలు సుమారు 12 అడుగుల పొడవు వరకు ఉండేవని, ఏనుగు 13 అడుగుల ఎత్తు, 12.5 టన్నుల బరువు కలిగి ఉండేదని తెలిపారు. ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ఉపనది ప్రాంతంలోనూ, ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి. సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి తాజాగా అందజేయగా, మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్ వారికి గతంలోనే సింగరేణి యాజమాన్యం అందజేసింది.

# ఘనంగా అఖిల్ యాదవ్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి,అక్టోబర్11(వార్తా ప్రభ): కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం యువ నాయకుడు అఖిల్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇటు పార్టీకి మరియు ప్రజలకు నీ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మున్ముందు ఉన్నత పదవులను పొందాలని ఆశీర్వది ంచారు. ఈ కార్యక్రమం లో చైతన్య యాదవ్,సంతోష్ యాదవ్, ఊడిగి మహేష్, బీమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## "శ్రీ అలంకార్ బోటిక్"ను ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



దుండిగల్, అక్టోబర్ 11, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట సింహపురి కాలనీ విజయచౌక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అలంకార్ బోటిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ముందుకు రావడం సమాజానికి ఆదర్శప్రాయమని, మహిళా ప్రాధాన్యత కలిగిన వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, 1వ డివిజన్ జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, అలాగే కాలనీ అసోసియేషన్ సభ్యులు నరసింహారెడ్డి, రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్ కు ఘన స్వాగతం



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11, (వార్తాప్రభ) : నూతన డిసిసి అధ్యక్షుల నియామకం కొరకు ఏఐసీసీ నియమించిన జిల్లా అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కి విచ్చేసి, జిల్లా పార్టీ కార్యాలయంలో డిసిసి నియామకం కోసం బయోడేటాను పరిశీలనకు తీసుకొని, జిల్లా ముఖ్య నాయకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని అంజలి నిమ్బల్కర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజర్లు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పి. విజయ రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత్ రావు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం, టిపిసిసి జనరల్ సెక్రెటరీ పీసరి మైపాల్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## 79.58 కోట్ల అంచనా వ్యయం తో నాళాల విస్తరణ పనులు.

శాసనసభ్యులు అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (వార్తాప్రభ)::శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ పరిధిలో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు రూ.18.92 కోట్లతో నిర్మిస్తున్న ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణం,బెడ్,సైడ్ వాల్స్ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొత్తం రూ.79.58 కోట్ల అంచనా వ్యయంతో నాలల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పనులు త్వరితగతిన, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని,వర్షాకాలం ముందే పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈ ధీరజ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## బాబు విజన్ తో విశాఖను చూస్తే వావ్ అనాల్సిందే !

విశాఖ ఎంతో పొటెన్షియాలిటీ ఉన్న మెగా సిటీ. ఒక్క మాటలో చెప్పాలీ అంటే హైదరాబాద్ తోనూ చెన్నై, ముంబై లతోనూ ధీటుగా ఎదిగే సత్తా ఉన్న పవర్ ఫుల్ సిటీ. ఆనాడు ఆంగ్లేయులు సైతం గుర్తించి అభివృద్ధి చేసిన మహా నగరం విశాఖ. అలాంటి విశాఖ గడచిన మూడు దశాబ్దాలలో శరవేగంగా ఎదుగుతూ వస్తోంది. మరీ ముఖ్యంగా విభజన తరువాత ఏపీకి అతి పెద్ద దిక్కుగా ఆశా కిరణం గా మారింది అన్నది కూడా అసలైన వాస్తవం. విశాఖ ఏపీకి అనధికార రాజధాని అన్నా అతిశయోక్తి లేదు అంటారు. : ఇక ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమగ్రమైన అభివృద్ధికి ప్రణాళికలను రచిస్తోంది. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నది కూటమి సర్కార్ ఉద్దేశ్యంగా ఉంది. అందులో ఎంతో అవకాశం ఉన్న విశాఖ మీద స్పెషల్ ఫోకస్ పెడుతోంది. విశాఖను ఐటీ రాజధానిగా చేయాలని కూడా గట్టి పట్టుదలతో ఉంది. ఇక కూటమి ప్రభుత్వం అనేక ఐటీ సంస్థలను విశాఖలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటోంది. ఎంతో ఘనత వహించిన ప్రముఖ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేసేందుకు ఉబలాటపడడం అన్నది ఇపుడు కీలకంగా మారుతోంది. బాబు మార్క్ విజన్ : విశాఖ మీద బాబు చాలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు అనడంలో రెండవ మాట అయితే లేదని చెప్పాల్సిందే. గూగుల్ టీసీఎస్ వంటి ప్రముఖ దిగ్గజ సంస్థలు విశాఖలో అడుగుపెట్టడం వెనక బాబు కృషి చాలానే ఉంది. విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దాలన్నది బాబు మాస్టర్ ప్లాన్ అని అంటున్నారు. ఇక మంత్రివర్గ సమావేశాంలో విశాఖ ప్రగతి గురించి తనదైన విజన్ గురించి బాబు చేసిన కీలక వ్యాఖ్యలు చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థం అవుతుంది. %శాశ్రీంశీ =ఖుం% – కోటి సంతకాలు క్యాడర్ ని యాక్టివ్ చేయడానికేనా ? పశ్చిమ ముంబై మాదిరిగా : విశాఖ 2028 నాటికి వేలాది మందికి ఐటీ ఉద్యోగాలు కల్పించే అతి ముఖ్య కేంద్రంగా మారుతుందని బాబు చెప్పుకొచ్చారు. అంతే కాదు పశ్చిమ ముంబై మాదిరిగా తూర్పున విశాఖ తయారు అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విశాఖ మహా నగరంగా రూపొందడమే కాదు ఒక ప్రత్యేక నగరంగా దేశంలోనే వెలుగొందుతుందని బాబు అంటున్నారు. దీనికి ఎంతో దూరం కూడా లేదని కేవలం పదిహేనేళ్ల వ్యవధిలోనే విశాఖ అద్భుతమైన మహా నగరంగా అవతరిస్తుందని బాబు గట్టి ధీమాను వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ సెంటర్ రాకతో : విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాక నిజంగా ఒక అద్భుతమని కూడా ఆయన చెబుతున్నారు. ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాక సోలోగా పెద్ద ఎత్తున భారీ పెట్టుబడులతో ఒక సంస్థ దేశంలోకి రావడం ఆ చాన్స్ ఏపీకి అందునా విశాఖకు దక్కడం అంటే విశాఖ ఈజ్ గ్రేట్ అని అంటున్నారు. ఇదిలా ఉంటే గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం విషయంలో చంద్రబాబు చేసిన కృషికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రివర్గ సమావేశంలో ప్రశంసించారు. బాబు మార్క్ విజన్ ఇదని మంత్రులు కూడా కొనియాడుతున్నారు. ఏది ఏమైనా బాబు అమరావతితో పాటు విశాఖను కూడా అత్యద్భుతంగా రేపటి తరానికి అందించే విషయంలో పూర్తి ఫోకస్ పెట్టారన్నది వాస్తవం అని చెబుతున్నారు. ఈ దెబ్బతో ఉత్తరాంధ్ర దశ తిరగడమే కాదు దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా కూటమి సర్కార్ పాలసీలు ఉన్నాయని అంటున్నారు.

## 455 కే ఎల్ సామర్థ్యం గల మంచినీటి రిజర్వాయర్ ప్రారంభం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ వన్ పరిధిలోగల 46వ డివిజన్ నందు భీముని వారి పేట కొండ ప్రాంతంలో గల యానాదుల బజార్ నందు 455 కిలో లీటర్ల సామర్థ్యం గల మంచినీటి రిజర్వాయర్ను శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్కిల్ వన్ పరిధిలోని కొండ ప్రాంతాలలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యం మరింత మరుగుపరిచేందుకు నూతనంగా త్రాగునీటి రిజర్వాయర్ మున్సిపల్ సాధారణ నిధులు రూ. 1.7 కోట్ల రూపాయలతో నిర్మించటమే కాకుండా ప్రారంభించుకొని త్రాగునీరను ప్రతి ఒక్కరికి అందేటట్టు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిరునవ్వుల పువ్వులు



చిరునవ్వే నవ్వగా
ఉండునోయి! గొప్పగా
వెలుగుతాయి! ముఖములు
దేదీప్యమానంగా
నవ్వులేని మోములు
నీరులేని చెరువులు
పరికింప తలపించును
అమావాస్య రాత్రులు
ఆరోగ్య ప్రదాతలు
ఆయుష్షు కారకాలు

మోవి పైన నవ్వులు
వికసించిన పువ్వులు
దినదినము నవ్వాలి
వెలుగులై పూయాలి
ఖర్చులు లేని నగవులు
ఖరీదైన కానుకలు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, సెల్:9966414580.

# బాబు పాలనలో మధ్యాంధ్రప్రదేశ్ గా ఆంధ్రప్రదేశ్.....

**● ఆంధ్రప్రదేశ్ అంతటా కల్తీ మద్యం.... ● కళ్ళు మూసుకున్న కూటమి ప్రభుత్వం.... ● ఎన్డీయే కూటమి తెదేపా పాలనపై ధ్వజమెత్తిన మహిళా సంఘాల నేతలు**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ, లెనిన్ సెంటర్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన ధర్నా లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మద్యాన్ని అంచలంచలుగా నియంత్రిస్తామని హామీ ఇచ్చి గెలిచిన తరువాత మన రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మారుస్తున్న కూటమి ప్రభుత్వం. అంతే కాకుండా కల్తీ మద్యాన్ని కూడా తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న దానిపై మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాని పవన్ కళ్యాణ్ గారు కాని కల్తీ మద్యం పై స్పందించక పోవడం సిగ్గు చేటు. అంతే కాకుండా మన ఎన్టీఆర్ జిల్లా లో ఇబ్రహింపట్నం మరియు విద్యధరపురలో శ్రీనివాస్ వైన్స్ లో కల్తీ మద్యం అమ్ముతున్నారని తెలిసినా నియోజకవర్గ బీజేపీ శాసనసభ్యులు సృజనా చౌదరి పట్టించుకోని పరిస్తితి. తాగడానికి నీళ్లు దొరకవు, అనారోగ్యానికి పభుత్వ హాస్పటల్ లో మందులు అందించలేని కూటమి ప్రభుత్వం మద్యాన్ని మాత్రం గుడి బడి అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ ఒక టైమ్ పాటించ కుండా విచ్చల విడిగా మద్యాన్ని అమ్మే పరిస్థితి తీసుకొచ్చిందని మద్యం మీద వచ్చే ఆదాయం తోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు అనే విధం గా మద్యాన్ని పెంచిపోషిస్తున్నారు అని అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు సాయికుమార్, యువజన సమాఖ్య నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్ మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టాలని విజయవాడ నగరంలో మారుమూల ప్రాంతాలల్లో, నగరంలో స్కూల్, కాలేజ్ లలో కూడా అనేక రకాలుగా మత్తు పదార్థాలు సప్లయ్ అవుతున్నా ప్రభుత్వం కానీ పోలీస్ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని అని అన్నారు. మత్తు యువత పదార్థాలు వల్ల చెడు మార్గాలలో నడుస్తూ వారి జీవితాలను నాశనం చేసుకొంటున్నారు అని కావున మద్యాన్ని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టాలని ప్రభుత్వం అరికట్టాలని లేని పక్షం లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు. ఈ ధర్నా లో పాల్గొన్న మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతి, నగర నాయకులు డి. రమణమ్మ, తమ్మిన దుర్గ, చింతాడ పార్వతి, ఎన్ భాగ్యలక్ష్మి, నక్కా రాజ్య లక్ష్మి ఎన్ .శాంత, పి.తవుడమ్మ, అనిత, షైనీ, జి.మణి కుమారి, భువన సుందరి, యువజన సమాఖ్య నాయకులు ఎస్ .మోహన్, గాడి అజయ్, విద్యార్థి సమాఖ్య నాయకులు కార్తీక్, జగదీష్, అభి, షణ్ముఖ ప్రియ, ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పేర్ని పై మంత్రి కొల్లు కక్ష సాధింపు దుర్మార్గం !

**షేక్ గౌస్ మొహిద్దీన్ వైసిపి సీనియర్ నాయకులు వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మెన్.**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ మంత్రి పేర్ని నాని పై మంత్రి కొల్లు రవీంద్ర కక్ష సాధింపు చర్యలు దుర్మార్గమని వైసీపీ సీనియర్ నేత, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. శనివారం వించిపేట లోని తన కార్యాలయంలో మీడియా సమావేశంలో గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా, బందరు పట్టణ వైసిపి అధ్యక్షుడిని ఒక రౌడీ షీటర్ వలే ప్రతీ రోజు స్టేషన్ కి వచ్చి సంతకం పెట్టాలని వేధిస్తున్న అక్కడి సి.ఐ చట్టవిరుద్ధమైన వైఖరిని ఖండించిన మాజీ మంత్రి పేర్ని నాని పై వేలు చూపిస్తూ అక్కడి సి ఐ దురుసుగా ప్రవర్తిస్తే.. దానిని విస్మరించి పేర్ని పోలీసులపై దౌర్జన్యం చేశారంటూ అంటూ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించడం దుర్మార్గమని, తన రాజకీయ కక్షసాధింపు కోసం పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అక్రమ కేసులు పెట్టడం అన్యాయం అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని షేక్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. తాను ఒక మంత్రి అయిఉండి తాము సైగ చేస్తే వైసిపి నేతలు రోడ్లపై తిరగలేరంటూ కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించడం చట్ట విరుద్ధం కాదా ? ఆయన మాటలు రౌడీయిజాన్ని ప్రోత్సహించడం కాదా అని గౌస్ మొహిద్దీన్ ప్రశ్నించారు ? కొల్లు ఉడత చప్పుళ్లకు ఇక్కడ భయపడే వాళ్ళు ఎవరూ లేరని, ఆ సైగ ఏదో చెయ్యాలని తాము కూడా దానికి తగిన విధంగా స్పందిస్తామని గౌస్ మొహిద్దీన్ ఘాటుగా స్పందించారు. ఒక మాజీ మంత్రి పై సి.ఐ అమర్యాద గా ప్రవర్తిస్తే దానిని ఖండించాల్సింది పోయి తిరిగి పేర్ని నాని పైనే అక్రమ కేసులు దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. రోజులు ఎల్లకాలం ఒకేలా ఉండవనిఆది గుర్తు పెట్టుకోవాలని కొల్లు కు గౌస్ మొహిద్దీన్ హితవు పలికారు. కల్తీ మద్యాని ఒక పరిశ్రమలా భారీ స్థాయిలో నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్న టిడిపి నాయకులపై చర్యలు తీసుకోవడం మాని, ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం ద్వారా కూటమి ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ..లేకుంటే దీనికి సమాధానం చెప్పే రోజు ఒకటి వస్తుందని అది గుర్తు పెట్టుకోవాలని ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ టిడిపి నాయకులను హెచ్చరించారు !

# పూర్తిస్థాయిలో డీసిల్టింగ్ పనులను నిర్వహించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం శాఖాధిపతులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో అన్నారు. పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్, ఫైవ్ రూట్, బెంజ్ సర్కిల్ నుండి రామవరప్పాడు వెళ్లే సర్వీసు రోడ్డు ప్రాంతాలలో పూర్తి స్థాయిలో డీసిల్టింగ్ పనులను నిర్వహించి, రోడ్డు మీద వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వర్షం పడిన వెంటనే మాన్సూన్ రెస్పాన్స్ టీం వారు తీసుకోవాల్సిన చర్యలు, తొలగించాల్సిన వర్షపు నీటి నిల్వలను పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి నిల్వలను తీసే గల్ఫర్లు వర్షపు నీటి నిల్వలను తీసే గల్ఫర్లు, సక్కర్ మెషిన్లు, వాహనాలు, సిద్ధంగా ఉంచుకోవాలని వెహికల్ డిపో ఇంజనీరింగ్ సిబ్బంది మరియు పారిశుద్ధ సిబ్బందితో సమన్వయంతో ఎటువంటి అవసరాలున్న వెంటనే తీర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడితేనే కాకుండా నగరంలో నిరంతరాయంగా డీసిల్టింగ్ పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అవసరమైన వాహనాలన్నిటిని ఉపయోగించి డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మాజీ కేంద్ర మంత్రి వర్యులు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ ( సుజనా చౌదరి) ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేశారు. పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బాధితులకు వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు మొత్తం 59 చెక్కులను రూ 25 లక్షల 45 వేల విలువైన చెక్కులను బాధితులకు ఎన్డీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజా ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విద్యా ,వైద్య రంగాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటివరకు 347 మంది లబ్ధిదారులకు రూ 2 కోట్ల 80 లక్షల,70 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, మరియు 79 మంది బాధితులకు రూ 3 కోట్ల 80 లక్షల 52 వేల విలువైన ఎ ల్ ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను అందజేశామన్నారు. ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, అబ్దుల్ ఖాదర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, కూటమి నేతలు బొల్లేపల్లి కోటేశ్వరరావు, ఏలూరు సాయి శరత్, పితాని పద్మ, పగడాల కృష్ణ, నున్నకృష్ణ, భూదాల నందకుమారి, డాక్టర్ సిహెచ్ హనుమంతరావు , రుద్రపాటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# చెరువు సెంటర్ లో ఉన్న శ్రీనివాస వైన్స్ ను సీజ్ చేయాలి....

**వైసీపీ ఎన్టీఆర్ జిల్లా.అధికార ప్రతినిధి పొదిలి చంటి బాబు**

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అద్దేపల్లి జనార్ధ రావు బినామీ గా ఉన్న ఆ వైన్స్ షాపు లో నకిలీ మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరిగాయి. గతంలో ఆ షాప్ మీద ఎక్సైజ్ అధికారులు సోదాలు చేసి మద్యం బాటిల్స్ సీజ్ చేసినట్లు వార్తలు కూడా వచ్చాయి. నగరంలో చాలా వైన్స్ షాపు లో నకిలీ మద్యం అమ్మకాలు జరిగాయి అని వార్తలు వస్తున్నాయి... వాటన్నిటిని ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించి నకిలీ మద్యం గుర్తించాలని వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి పొదిలి చంటి బాబు శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. స్పిరిట్ ను అధిక మొత్తంలో కలపడం వల్ల మద్యం తాగేవారు అనారోగ్య కారణాలతో చనిపోయారని .. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు పోలీసు అధికారులు విచారణ జరిపించాలి.. గత మూడు రోజులుగా నకిలీ మద్యం వ్యవహారం లో ఈ ప్రాంతంలో ఉన్న శ్రీనివాస వైన్స్ మీద ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక శాసనసభ్యులు సుజనా చౌదరి ఎందుకు దృష్టి పెట్టలేదు కూటమికి చెందినవారనా ? ఆ వైన్స్ షాపు సీజ్ చేయాలని ఆయన తన ప్రకటనలో డిమాండ్ చేశారు.

# పాలక మండలి ఛైర్మన్, సభ్యులను అభినందించిన మంత్రి

**ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా సేవలందించాలి - రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పాలక మండలి ఛైర్మెన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొర్రా రాధాకృష్ణ (గాంధీ), సభ్యులను రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారధి, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య లు శనివారం ఉదయం దుర్గగుడిలో కలిసి వారిని అభినందించారు. దుర్గ గుడి పాలక మండలి ఛైర్మెన్ గా బొర్రా రాధాకృష్ణ (గాంధీ) ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుర్గమ్మ కు సేవ చేసే అవకాశం ఛైర్మన్ కు, సభ్యులకు కల్పించారని దానిని సద్వినియోగం చేసుకుని ముఖ్యమంత్రి ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం పాలక మండలి పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా భక్తులకు సేవలు అందించాలన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు పెద్ద పీట వేయాలని మంత్రి కొలుసు పార్థసారధి ఛైర్మన్, సభ్యులకు తెలియజేశారు.

# దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ కేంద్ర మంత్రి వర్యులు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ సుజనా చౌదరి శనివారం కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు ఈ ఓ శీనా నాయక్ ఆలయ అధికారులు ఎమ్మెల్యే సుజనా కు స్వాగతం పలికారుదర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వదనం చేసి అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధ కృష్ణ( గాంధీ) కు మరియు పాలకమండలి సభ్యులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి శుభాకాంక్షలు తెలిపారు

# మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి.





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు ఆసుపత్రుల వైద్యుల సహకారంతో 34 వ డివిజన్, కేదారేశ్వరపేట , విఎంసి కళ్యాణమండపంలో ఆర్థోపెడిక్, డెంటల్, , స్త్రీల అనారోగ్య సమస్యలు, ఆయుర్వేద వైద్యశాలల ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని శనివారం మాజీ కేంద్ర మంత్రి వర్యులు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి ) ప్రారంభించారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పల్మనాలజీ, దంత సమస్యలు, కంటి వైద్యం, ఆయుర్వేద వైద్య విభాగాలలో పరీక్షలు నిర్వహించారు, ఈ వైద్య శిబిరంలో సుమారు 325 మంది పాల్గొని చికిత్సలు పొందారు..అవసరమైన వారికి డాక్టర్లు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు అధికంగా నివసించే పశ్చిమ నియోజకవర్గం లో వారి ఆరోగ్య సంరక్షణ కోసం మెగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజ సేవలో భాగస్వాములై సేవలందిస్తున్న వైద్యులను ఎమ్మెల్యే సుజనా అభినందించారు. ఈ శిబిరంలో ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, బెస్ట్ సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు డాక్టర్ పూజిత, డాక్టర్ శ్రీ తేజ, డాక్టర్ భవాని, దూహిత డెంటల్ వైద్యశాల డాక్టర్ పల్లవి, పిళ్ళైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్లు డాక్టర్ సత్య ప్రసాద్, డాక్టర్ గాయత్రి మ్యాక్సీవిజన్ ఐ హాస్పిటల్ మేనేజర్ డాక్టర్ రామ్మోహన్రావు తమ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, కూటమి నేతలు అడ్డూరి కొండలరావు, రుద్రపాటి వెంకటేష్, ఆకుల రవిశంకర్, బొడ్డు నాగలక్ష్మి, ఆకుల తన్వి నాయుడు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా, చింతా సృజన్ ( బాబీ) మోహన లక్ష్మీ, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు పర్యవేక్షించారు.

# నూతన జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు మేలు

**సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ పై మంత్రి సుభాష్ ఇంటింటా ప్రచారం**





**రామచంద్రపురం,అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామంలో కూటమి పార్టీ నాయకులతో కలిసి సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ పై ఇంటింటా ప్రచార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలు, వ్యాపారులు వద్దకు వెళ్లి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరె ప్రయోజనాలను వివరించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేస్తున్నామన్నారు. జిఎస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాల వస్తువుల ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జిఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యయమని మంత్రి పేర్కొన్నారు. ఈనెల 19 వరకు జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కలిగేలా అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామన్నారు. జీఎస్టీ 2.0 తో రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్ల మేర ఆదా అవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, టేకుమూడి సత్యనారాయణ, పెంకే సాంబశివరావు, కామేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్, గోవిందు బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పేర్ని నాని అతని అనుచరులపై కేసు నమోదు.



**మచిలీపట్నం అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైఎస్ఆర్సిపి పార్టీ టౌన్ అధ్యక్షులు మేకల సుబ్బన్నకు మద్దతుగా మాజీ మంత్రి పేర్ని నాని మచిలీపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఏసుబాబు పై దురుసుగా ప్రవర్తించడం, బెదిరించడానికి ప్రయత్నించడం ను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సీరియస్ గా తీసుకున్నారు. మాజీ మంత్రి పేర్ని నాని, అతని అనుచరులపై చిలకలపూడి పోలీస్ స్టేషన్ నందు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. ఎస్హెచ్ఓ ఏసు బాబు ను బెదిరించే విధంగా మాట్లాడినందున పేర్ని నాని పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చెప్పిన మరునాడే చిలకలపూడి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్ సి సి ఫుటేజ్ వీడియో ఆధారంగా గుర్తించిన మొదటి పదిమందికి నోటీసులు జారీ చేశారు. మిగతా వారిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వీడియో ఆధారంగా విచారణ చేస్తున్నామని మిగతా వారిని గుర్తించి త్వరలో నోటీసులు జారీ చేస్తామని చిలకలపూడి ఎస్ హెచ్ ఓ తెలిపారు.

## కోటికలపూడి గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని కోటికలపూడి గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రెంటపల్లి వెంకటేశ్వరరావు ఇంటి నుండి రాంబాబు ఇంటి వరకు డ్రైనేజీ నీళ్లు వెళ్లే దారి లేక రోడ్డుపైన నిలిచిపోతున్నాయి. ఎప్పుడు మురుగునీరు నిలబండడంతో విష జ్వరాలు ప్రబలి ప్రజలు అల్లాడుతున్నారు. ఎప్పుడు ఏ అనారోగ్యం సంభవిస్తుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమస్యను వివరించిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు గ్రామస్తులు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి మురుగునీరు సమస్యను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంబరాన్ని అంటిన సిసిఆర్ స్వర్ణోత్సవ వేడుకలు

**కోదాడ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాఠశాల ఆవిర్భావం నాటినుండి నేటి వరకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థులను తీర్చు దిద్దుతున్న విద్యా సంస్థ సేంట్ జోసఫ్ సిసిఆర్ అని బిషప్ ధమన్ కుమార్ అన్నారు. శనివారం కోదాడ సిసిఆర్ విద్యా నిలయంలో పాఠశాల స్వర్ణోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతోనే వినయం, క్రమశిక్షణ అలవడుతాయని సిసిఆర్ ఉపాధ్యాయులు ఉన్నత విలువలతో కూడిన విద్యను గత 50 ఏళ్లుగా విద్యార్థులకు బోధించారన్నారు. ఏసుప్రభు బోధనలు ప్రేమా, శాంతి, కరుణా, జాలి, దయ పాఠశాల స్వర్ణోత్సవాలకు ఆనాటి పూర్వ విద్యార్థులు చేరుకోవడానికి ప్రధాన భూమిక అన్నారు. ఎంతోమంది త్యాగమూర్తుల సేవల ఫలితంగానే దిగ్విజయంగా ఈ పాఠశాల నేటి వరకు కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన క్రమశిక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో సిసిఆర్ పాఠశాల సఫలీకృతమైందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పాఠశాల తల్లిదండ్రుల అభిమానాన్ని పొందిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆన్ జ్యోతి మాట్లాడుతూ పాఠశాలలో గత 50 ఏళ్ల నుండి వేలాదిమంది విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసి దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. సంస్థ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉన్నత ప్రమాణాలు, విలువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పాఠశాలలో అమలు చేస్తున్నామని అన్నారు. పాఠశాల నివేదికను సమర్పించారు. స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సుపీరియర్ జనరల్ జపమాల వట్టే, ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శేరీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేవస్థానం లో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**రాజగోపురం ప్రాంగణంలో ఘనంగా నిర్వహణ**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనా నాయక్ 16 మంది ధర్మకర్తల మండలి సభ్యులు, 1 ఎక్స్ అఫీషియో మెంబెర్, 2 ప్రత్యేక ఆహ్వానితులతో ప్రమాణం చేయించారు.అనంతరం చైర్మన్ ఎన్నిక నిర్వహించారు.ఇద్దరు సభ్యులు చైర్మన్ గా శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ )ని చైర్మన్ గా ప్రతిపాదించగా,మిగతా సభ్యులు ఏకగ్రీవంగా బలపరిచారు. దాంతో శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) చైర్మన్ గా ఎన్నికయినట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు. అనంతరం ధర్మకర్తల మండలి ప్రత్యేక సమావేశం జరిగింది.చైర్మన్,సభ్యులు శ్రీ దుర్గా మల్లేశ్వరులకు,ప్రభుత్వమునకు ధన్యవాదములు తెలియజేసారు.అనంతరం ఈవో శీనా నాయక్ ఆలయ మర్యాదలతో నూతన చైర్మన్, సభ్యులను ఆలయంలోనికి తోడ్కోని వెళ్లి అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం అందించారు.అనంతరం మహా మంటపం 6వ అంతస్తులో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో వీకే. శీనా నాయక్ వార్లు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. రాజధానిలో ఉన్న ప్రాముఖ్య ఆలయమైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని, మాస్టర్ ప్లాన్ అమలుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని, దసరా లో ఈవో సారద్యం లో పని చేసి ఉత్సవాలు విజయవంతం చేసిన రీతిలో సిబ్బంది అంతా అదే స్ఫూర్తి కొనసాగించాలని, ధర్మకర్తల మండలి మొత్తం సిబ్బంది, ఈవో తో కలసి మెలసి ఒకే కుటుంబంగా ముందుకు సాగుతామని శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) పేర్కొన్నారు. దేవస్థానం ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ధర్మ కర్తల మండలి సహకారంతో ముందుకు సాగుతామని,భక్తులకు సరైన సౌకర్యాల కల్పన కు కృషి చేస్తామని పేర్కొన్నారు. కొండ దిగువున నూతనంగా సమాచారకేంద్రాల ఏర్పాటు, భక్తుల కోసం కొత్త బ్యాటరీ వాహనాల ఏర్పాటు చేస్తున్నామని ఈవో వివరించారు. భక్తి, ఆధ్యాత్మిక భావన ఉన్న ధర్మకర్తల మండలితో సంయుక్తంగా ముందుకు సాగుతామని తెలిపారు. నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా గాంధీ, సభ్యులను రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి, కొల్లు రవీంద్ర, స్థానిక శాసన సభ్యులు సుజనా చౌదరి,ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ తదితరులు పాల్గొని, అభినందనలు తెలియజేసారు. ప్రమాణ స్వీకారం చేసిన వారు బొర్రా రాధాకృష్ణ (గాంధీ) చైర్మన్అవ్వారు శ్రీనివాసరావు, (బుల్లబ్బాయి) బడేటి ధర్మారావు,శ్రీమతి గూడపాటి వెంకట సరోజినీ దేవి,జి.వి.నాగేశ్వరరావుజి.హరికృష్ణ,శ్రీమతి జింకా లక్ష్మీదేవి, శ్రీమతి మన్నె కళావతి,శ్రీమతి మోరు శ్రావణి,శ్రీమతి పనబాక భూలక్ష్మి,పెనుమత్స రాఘవరాజు,ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యకుమార్, శ్రీమతి సుకాశి సరిత, శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి, తోటకూర వెంకటరమణారావుశ్రీమతి తరిగొప్పల పార్వతి.ఎల్.దుర్గా ప్రసాద్, ప్రధాన అర్చక, ఎక్స్ అఫీషియో సభ్యుడు ప్రత్యేక ఆహ్వానితులుగా వెలగపూడి శంకరబాబుమార్తి రామ బ్రహ్మం హాజరయ్యారు.

## పెదపాలపర్రు గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్న గన్నమనేని దాతృత్వం

- గంగాసమేత మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి రూ.17 లక్షలు
- గ్రామస్తుల భక్తి, శివ శంకర నామ స్మరణతో ఘనంగా అర్చక నివాస గృహం ప్రారంభం




**ముదినేపల్లి,అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శనివారం ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పెదపాలపర్రు గ్రామానికి శుభదినంగా నిలిచింది. గ్రామంలోని పురాతనమైన, పవిత్రమైన శ్రీ గంగాసమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చక నివాస గృహప్రవేశం కార్యక్రమం గ్రామస్తుల భక్తి, ఆనందాల మధ్య ఘనంగా జరిగింది. ఈ పుణ్యకార్యానికి ప్రధాన కర్తగా గన్నమనేని హరి రామ కృష్ణ ప్రసాద్, దయాళ్ ప్యారి దంపతులు నిలిచారు. తమ తల్లిదండ్రులు ు గన్నమనేని భాస్కరరావు, సీతారావమ్మ స్మారకార్థంగా ఈ భవన నిర్మాణానికి రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఈ నిర్మాణం వారి దాతృత్వానికి చిహ్నంగా నిలిచి పోనుండగా, మరోవైపు వారి తల్లిదండ్రుల భక్తి, సేవాభావాలకు ప్రతీకగా నిలుస్తుంది. భాస్కరరావు ఈ దేవస్థానం అభివృద్ధికి గతంలో చేసిన కృషి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఆయన బాటలో కుమారుడు హరి రామ కృష్ణ ప్రసాద్ చేపట్టిన ఈ దైవకార్యం గ్రామానికి గర్వకారణం అయ్యింది. గ్రామస్థులందరూ హరి రామ కృష్ణ ప్రసాద్ దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు ప్రకటించారు.

## మహిళ అనుమానాస్పద మృతి

**- కొండపల్లి పారిశ్రామికవాడలో జాతీయ రహదారి పక్కన ముళ్ల పొదల్లో మృతదేహం లభ్యం**

**- హతురాలు శ్రామిక నగర్ వాసి**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పారిశ్రామికవాడలో ఓ మహిళ దారుణంగా చోటుచేసుకుంది. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, సేకరించిన సమాచారం ప్రకారం కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు) చర్చి రోడ్డులో కందిమళ్ల మణి (40) గత 15 సంవత్సరాల నుంచి నివసిస్తోంది. ఈమె భర్త శేషారావు అనారోగ్యంతో పదేళ్ల క్రితం మరణించాడు. కుమారుడు కృష్ణవంశీ (22) డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, కుమార్తె ఉషశ్రీ (18) పదో తరగతి వరకు చదివి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటోంది. కందిమళ్ల మణి పారిశ్రామికవాడలోని ఓ కంపెనీలో పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటోంది. రోజూలాగే శనివారం ఉదయం ఇంటి నుంచి కంపెనీలో పనికి వెళ్లింది. మధ్యాహ్న సమయంలో హత్యకు గురైన విషయం వెలుగులోకి వచ్చింది. జాతీయ రహదారి పక్కన జ్యోతి హోటల్ సమీపంలోని ముళ్లపొదల్లో పట్టపగలు మృతదేహం లభించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహం వద్ద కండోమ్ ప్యాకెట్లు లభించినట్లు సమాచారం. హత్యకు గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు వాస్తవాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి ఛేదిస్తామని సీఐ ఎ.చంద్రశేఖర్ తెలిపారు.

## మద్యం షాపులను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు.



**మచిలీపట్నం అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మూలక చెరువు నకిలీ మద్యం సంఘటన నేపథ్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 21 మద్యం షాపులను, ఏడు బార్లను సిఐ ,ఎస్ఐ నేతృత్వంలో రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. వైన్స్, బార్ షాప్ లలో ఉన్న బాటిల్స్ ను హిల్స్ కోడ్, ఏపీ టాట్ కోడ్ తో మొబైల్ యాప్స్ తో కోడ్ లను క్షుణ్ణంగా తనిఖీ చేసే బాటిల్స్ ఏ డిపో నుండి ఏ షాపుకు సప్లై చేయబడిందో మొదలగు వివరాలను నమోదు చేశారు. చెక్ చేసిన మద్యం బాటిల్ సంబంధిత షాప్ కు సంబంధించిన లేవా అని క్షుణ్ణంగా పరిశీలించారు ఆల్కహాల్ కిట్టు ద్వారా మద్యం నాణ్యతను పరిశీలించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం 21 షాపుల నుండి 15 లిక్కర్ శాంపిల్స్ లను అదే విధంగా ఏడు బార్ల నుండి 7 శాంపిల్స్ ను కెమికల్ ఎనాలసిస్ ల్యాబ్ కు పంపించారని, సేకరించిన శాంపిల్స్ రిపోర్ట్ లో ఎటువంటి డైల్యూషన్ లేదని అధికారులు తెలిపారు. మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని మద్యం షాపులు, బార్లు నిరంతరం అధికారుల నిఘాలో ఉంటాయి అని ఇన్స్పెక్టర్ ప్రకటన ద్వారా తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

**- శాసనసభ్యులు యార్లగడ్డ**



**గన్నవరం : అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు బోధించడం లేదంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించిన యార్లగడ్డ తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని విజయవాడ రూరల్ ఎంఈఓ ఏ. సూరిబాబును ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, విద్యార్థుల హాజరును, పరిశీలించిన ఆయన విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించి విచారణ నివేదికను ఎమ్మెల్యే వెంకట్రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల హాజరు పెంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని, ప్రతి ఒక్క విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. గన్నవరం నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. తమ పిల్లల విద్యావున్నతి కోసం తల్లిదండ్రులు తగిన సమయం కేటాయించాలని యార్లగడ్డ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్

**ఒకరి మృతి ఇంకొకరికి గాయాలు**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో మధ్యాహ్నం ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు గాయాల పాలయ్యారు. లభించిన సమాచారం ప్రకారం నందిగామ వీరులపాడు మండలం నుండి వస్తున్న ద్విచక్ర వాహనం రింగు తిరుగుతున్న ట్రాక్టర్లను ఢీ కొనడంతో బైక్ నడుపుతున్న గుడి కందుల శాంతి కిరణ్ (28) అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న అల్లు రాము (35)కు గాయాలయ్యాయి. సమీపంలోని ప్రైవేటు హాస్పిటల్ తీసుకెళ్లగా శాంతి కిరణ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. రాముకు చికిత్స అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఎస్సై విజయలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి కృషి, పట్టుదలతో సుమారు 2.70 లక్షల ఎకరాలకు సాగునీరు


**రూ.25 లక్షలతో కలువగట్టు పటిష్టం - వచ్చే సీజన్లో మరో 3 వేల ఎకరాలకు సాగునీరు..**





**నూజివీడు, అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు నియోజకవర్గ రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం సాధించి నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందేలా చేసిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి రైతుల ఆశలకు నాంది పలికారు.తెలంగాణ రాష్ట్రం నుంచి పాడేరు రిజర్వాయర్‌కు సుమారు 700 క్యూసెక్కుల నీరు విడుదల చేయగా, అది రామచంద్రపురం 117 కాలువ ద్వారా నూజివీడు ప్రాంతాలకు చేరింది. అయితే నూజివీడు మరియు వేంపాడు కాలువలకు నీరు తగినంతగా అందడం లేదని రైతులు తెలియజేయగా, మంత్రి కొలుసు పార్థసారధి తెలంగాణ ప్రభుత్వాన్ని సంప్రదించి నీటి ప్రవాహాన్ని పెంచమని విజ్ఞప్తి చేశారు.గతంలో పాడేరు దగ్గర గట్టు దెబ్బతిన్న కారణంగా అధిక నీరు విడుదల చేస్తే ప్రమాదం ఉంటుందని తెలంగాణ అధికారులు సూచించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి కొలుసు పార్థసారధి , స్వంత నిధులతో రూ.1.30 లక్షలు ఖర్చు చేసి యుద్ధ ప్రాతిపదికన గట్టు పటిష్ఠ పనులు ప్రారంభించి పూర్తి చేశారు. డీసీ చైర్మన్ మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి గట్టు మరమ్మతులు వేగంగా పూర్తి చేయడంతో ఇప్పుడు ఆ కాలువ ద్వారా మొత్తం 1500 క్యూసెక్కుల సాగునీరు అందుతోంది.ఈ చర్యతో సుమారు 2.70 లక్షల ఎకరాలకు సాగునీరు చేరి, చాట్రాయి, ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి మండలాల రైతులకు పుష్కలంగా నీరు అందింది. ఇక మడిచర్ల మరియు ఇతర ప్రాంతాల్లో గట్టు బలహీనంగా ఉండడం వల్ల సాగునీరు అందకపోవడం గుర్తించిన మంత్రి కొలుసు పార్థసారధి , ఆ ప్రాంతంలో రూ.25 లక్షలు వెచ్చించి గట్టు పటిష్టం చేయాలని, తద్వారా వచ్చే సీజన్లో మిగిలిన 3 వేల ఎకరాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు."రైతుల పంటలు బాగా పండాలి. వారు సుఖసంతోషాలతో జీవించడం నా లక్ష్యం" అని మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.

# స్టైలిష్ అవుట్ ఫిట్ లో హుందాగా కనిపిస్తున్న సోనమ్ కపూర్!



బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ తన స్టైలిష్ లుక్ తో మరోసారి నెట్టింట హాట్ టాపిక్ గా నిలిచింది. తరచూ అందరిలో స్పెషల్ గా ఉండాలి అనుకునే సోనమ్ కపూర్ మరొక్కసారి తన స్టైల్ ఐకానిక్ ఎలాంటిదో కర్వాచౌత్ రోజు నిరూపించుకుంది.. బాలీవుడ్ లో ఫ్యాషన్ ని ఎప్పటికప్పుడు ఫాలో అయ్యే నటిగా ఇండస్ట్రీలో రాణిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా కర్వాచౌత్ రోజు ఒక స్టైలిష్ బనారసీ శారీలో మెరిసింది.. రెడ్ కలర్ బనారసీ శారీలో ఉన్న సోనమ్ కపూర్ అందాలు ఎంతోమందిని ఆశ్చర్యపరుస్తున్నాయి.. కర్వాచౌత్ రోజు క్లాసిక్, మోడ్రన్ రెండు కలగలిపి ఉన్న శారీని సోనమ్ కపూర్ ధరించింది.. కర్వాచౌత్ రోజు సోనమ్ కపూర్ బనారసీ చీరను ఎంచుకోవడంతో చాలామంది ఆమెకి సంస్కృతి సాంప్రదాయాలపై, ఇండియన్ వస్త్రాలపై ఎలాంటి గౌరవం ఉందో తెలుసుకోవచ్చు అంటూ మాట్లాడుకుంటున్నారు.. సోనమ్ కపూర్ కట్టుకున్న ఈ బనారసీ శారీలో జరీవర్క్ తో పాటు అనేక రంగులు కలగలిపి ఉండడంతో ఈ చీర అద్భుతంగా కనిపిస్తోంది. అలాగే కర్వాచౌత్ కి ఈ చీర మరింత ఆకర్షణీయంగా మారింది. అయితే సోనమ్ కపూర్ సాంప్రదాయమైనటువంటి బనారసీ శారీని ఎంచుకున్నప్పటికీ ఈ చీరను ఎప్పటిలాగా కామన్ గా కట్టుకోకుండా కాస్త డిఫరెంట్ స్టైల్లో మోడరన్ స్టైల్ లో కట్టుకోవడంతో మరింత అందంగా కనిపిస్తోంది. సేమ్ ఒక యువరాణి మాదిరిగా సోనమ్ కపూర్ చాలా హుందాగా కనిపిస్తోందని ఈ ఫోటోలు చూసిన చాలామంది ఆమె అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.అయితే సోనమ్ కపూర్ ధరించిన ఈ మోడ్రన్ బెనారసీ డ్రెస్ ను రియా కపూర్ తన దుస్తుల బ్రాండ్ నుంచి ప్రత్యేకంగా పంపించినట్లు సోనం కపూర్ వెల్లడించింది. ముఖ్యంగా ఫెస్టివల్ లో భాగంగా లాంచ్ చేసిన కొత్త డిజైనర్ దుస్తులను సోనమ్ కపూర్ కోసం రియా కపూర్ పంపించడంతో ఆ దుస్తులను ఈమె ధరించి.. ఆ ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పంచుకుంటూ రియా కపూర్ కి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ స్టైలిష్ చీర మరింత ఆకర్షణీయంగా కనిపించడం కోసంతన చెవులకు చెవు పోగులు, చేతులకు చమ్కీ బ్యాంగిల్స్ తో స్టైల్ చేయడంతో ఇవి చీరకి మరింత అందాన్ని జత చేశాయి. స్టైలిష్ మేకప్ తో నేచురల్ గా కనిపించడంతో పాటు శారీ కి సెట్ అయ్యేలా హెయిర్ ను స్టైల్ కూడా చేసుకుంది.. అలా మొత్తంగా పండగ లుక్ ని ఫుల్ ఫిల్ చేసేసింది సోనమ్ కపూర్. ఆమె నిర్భయమైన ఫ్యాషన్ ఎంపికలు ఆమె ఆత్మ విశ్వాసాన్ని నిరూపిస్తాయి. సోనమ్ కపూర్ సహజమైన గ్లామర్ కి ఇలాంటి మోడ్రన్ ఫ్యాషన్ ఎంపికలు ఆమెని ఇండస్ట్రీలో మరింత గొప్పగా నిలబెడతాయని,సాంప్రదాయ భారతీయ దుస్తులను మోడ్రన్ గా ఎలా ధరించవచ్చో సోనమ్ కపూర్ ఎప్పటికప్పుడు నిరూపిస్తుంది అంటూ చాలామంది నెటిజన్స్ సోనమ్ కపూర్ ని మెచ్చుకుంటున్నారు. అంతేకాదు సోనమ్ కపూర్ ఈ ఫోటోలను తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయడంతో చాలామంది ఆమె లుక్ కి ఫిదా అయిపోయామని,అందర్నీ మత్తులో ముంచేశారు అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# తెలుగు హీరోలకు విజయ్ ఊరటనిస్తాడా? ప్రతీ ఏడాది లాగానే వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా

: సినిమాలకు మంచి సీజన్ అంటే సంక్రాంతినే. విడి రోజుల్లో ఒక టికెట్ తెగితే, పండగ టైమ్ లో ఫ్యామిలీ టికెట్స్ మొత్తం తెగడంతో పండగ సీజన్ ను చాలా మంది దర్శకనిర్మాతలు టార్గెట్ చేస్తూ, తమ సినిమాలను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుంటారు. అందులో భాగంగానే ప్రతీ ఏడాది కొన్ని సినిమాలు సంక్రాంతికి రిలీజవుతూ తమ లక్ ను టెస్ట్ చేసుకుంటూ ఉంటాయి. ఈసారి సంక్రాంతికి భారీ పోటీ ప్రతీ ఏడాది లాగానే వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా పలు సినిమాలు రిలీజ్ కు రెడీ అయ్యాయి. ఈసారి తెలుగులో పోటీ కాస్త గట్టిగానే ఉండేట్టుంది. అందులో భాగంగానే మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మన శంకర వరప్రసాద్ గారు అందరి కంటే ముందుగా తమ సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నామని అనౌన్స్ చేశారు.

# రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధికి సహకరించాలి

## భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా అనుబంధం ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో శనివారం లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగాశ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోడె మొక్కుని ప్రారంభించారు.అనంతరం భీమేశ్వర స్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూదక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసామన్నారు.వేద పండితులు బ్రాహ్మణులు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20 తేదీన రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు.42 కోట్లతో రోడ్డు వెడల్పు 76 కోట్లతో ప్రస్తుతం ఆలయ విస్తరణ చేస్తున్నామని స్పష్టం చేశారు.శ్రీశ్రీశ్రీ విధూశేఖర బారతి శృంగేరి పీఠాధిపతి వారి అనుమతి సలహాలు సూచనలు తీసుకుని ఆలయ విస్తరణ చేపడుతున్నామని, రాజన్న ఆలయంలో పనులు జరుగుతున్న నేపథ్యంలో స్వామి వారికి ఏకాంత సేవలు ఏదవిధిగా జరుగుతాయని తెలిపారు.పార్వతీ పరమేశ్వర ఉత్సవ మూర్తులను క్షేత్రపాలకుడు అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను రాజన్న భక్తుల మధ్య ఊరేగింపుగా భీమేశ్వర్ ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించాం అని, (రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో దర్శనాలు, ఆర్జిత సేవలు కల్పిస్తున్నామన్నారు.రాజన్న భీమన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని, లోకకళ్యాణం జరగాలని కోరుకున్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు.రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న క్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనల, సలహాలు తీసుకొని ముందుకు పోతున్నామని, రాజన్న భక్తులు, పరిరక్షణ కమిటీ సభ్యులు, ప్రజలు రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు.రానున్న మరో వంద సంవత్సరాల వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామనిభరోసానిచ్చారు.రోడ్డు వెడల్పులో ప్రభుత్వ అధికారుల సహకారాలు మరవలేనివని కొనియాడారు.ఈ నేల 19న శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదిశేఖర భారతి శర్మ వేములవాడ విచ్చేయనున్నారని,రాజన్న ఆలయానికి వచ్చి స్వామివారి దర్శించుకుని, పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. స్వామి వారికి ఘనస్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు.

# సంపద, శ్రేయస్సు కోసం ధన త్రయోదశి రోజున ధన్వంతరిని ఎలా పూజించాలంటే..



దీపావళి పండగ ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం లోని త్రయోదశి రోజు నుంచి మొదలవుతుంది. ఈ రోజుని ధన త్రయోదశిగా జరుపుకుంటారు. దీనినే ధన్ తేరస్ అని కూడా అంటారు. ఈ రోజున ధన్వంతరి జన్మదినం. అందుకనే ఆరోగ్యం, దీర్ఘాయువు , శ్రేయస్సుకు కారకుడైన ధన్వంతరికి అపారమైన ప్రాముఖ్యత కలిగి ఉంది. పురాణాల ప్రకారం ధన్వంతరి సముద్ర మంథనం సమయంలో సముద్రం నుంచి అమృత భాండాన్ని తీసుకుని ఉద్భవించాడు. ఇది శాశ్వతమైన శక్తి , సమృద్ధిని సూచిస్తుంది. ఈ పవిత్రమైన రోజున భక్తులు వ్యాధుల నుంచి విముక్తి పొందాలని, ధన్వంతరి ఆశీస్సులతో మంచి ఆరోగ్యమైన జీవితం లభించాలని ఆయనను పూజిస్తారు.2025 లో ధన్ తేరాస్ అక్టోబర్ 18వ తేదీ శనివారం జరుపుకోనున్నారు. హిందూ పంచాంగం ప్రకారం త్రయోదశి తిథి అక్టోబర్ 18 ఉదయం ప్రారంభమై అక్టోబర్ 19 తెల్లవారుజాము వరకు కొనసాగుతుంది. లక్ష్మీదేవి, కుబేరుడు, ధన్వంతరి దేవిని పూజించడానికి అత్యంత పవిత్రమైన పూజ ముహూర్తం సాయంత్రం 7:16 నుంచి రాత్రి 8:20 మధ్య ఉంది. ఇది ప్రదోష కాలంతో సమానంగా ఉంటుంది. ఇది ఆనందాన్ని, శ్రేయస్సును ఆకర్షించే ఆచారాలను నిర్వహించడానికి అనువైన సమయం.వేద జ్యోతిషశాస్త్రం ప్రకారం ఈ కాలంలో కొన్ని ధన్వంతరి ఆచరంతో పూజించడం వలన సంపద (ధనం), ఆరోగ్యం (ఆయుష్యం), శాంతిలకు సంబంధించిన గ్రహ ప్రభావాలు సమన్వయం అవుతాయి. ఈ ధన్ తేరాస్ రోజున ధన్వంతరి నుంచి శ్రేయస్సు, తేజస్సు ఆశీర్వాదాన్ని కోరుతూ నిర్వహించాల్సిన మూడు ప్రత్యేక ఆచారాలు ఏమిటో తెలుసుకుందాం..ధన్వంతరికి పంచామృతం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె , చక్కెరతో పాటు తులసి, వేప ఆకులు, గిలోయ్ లేదా అశ్వగంధ వంటి ఆయుర్వేద మూలికల మిశ్రమాన్ని అందించడం ద్వారా ధన్‌తేరస్ పూజను ప్రారంభించండి. నైవేద్యాన్ని సమర్పించేటప్పుడు.. "ఓం నమో భగవతే వాసుదేవాయ ధన్వంతరాయే అమృత-కలశ హస్తాయ సర్వ-అమాయ వినాశాయ త్రైలోక్య నాథాయ ధన్వంతి మహా-విష్ణవే నమః" అని జపించండి. ఈ విధంగా చేయడం వలన సానుకూల గ్రహ శక్తులను, ముఖ్యంగా బృహస్పతితో అనుసంధానించబడిన శక్తులను పెంచుతుంది. ఇంటికి ఆరోగ్యం, తేజస్సు, శ్రేయస్సును ఆహ్వానిస్తుంది.

**ధన్వంతరి దీపం వెలిగించండి:** శుభ ముహూర్తంలో తులసి, వేప ఆకులతో స్వచ్ఛమైన నెయ్యి దీపం (దీపం) వెలిగించడం వలన వ్యాధులు, చీకటి తొలగిపోతాయి. ధన్వంతరి ప్రతిమ ముందు దీపాన్ని ఉంచి, కనీసం 11 సార్లు "ఓం ధన్వంతరాయే నమః" లేదా ధన్వంతరి స్తోత్రాన్ని జపించండి. పూజ చేసే సమయం అంతా దీపం స్థిరంగా వెలగాలి. దీపం నిరంతర జ్వాల నిరంతర సమృద్ధి ప్రవాహాన్ని సూచిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం ఈ చర్య గురు, శుక్ర గ్రహాల శుభ ప్రభావాలను బలపరుస్తుంది. ఆరోగ్యం, శ్రేయస్సును తెస్తుంది.

**ఈ వస్తువులను కొని ఇంటికి తీసుకుని రండి:** ధన త్రయోదశి రోజున బంగారం, వెండి లేదా రాగిని కొనడం ఒక సంప్రదాయం. అయితే ఈ పనిని పవిత్ర ఉద్దేశ్యంతో చేసినప్పుడు.. అది శక్తివంతమైన ఆధ్యాత్మిక చర్యగా మారుతుంది. ముహూర్త సమయంలో రాగి పాత్ర, ఆయుర్వేద పాత్ర లేదా ధన్వంతరి యంత్రాన్ని కొనండి. దానిని ఇంటికి తీసుకువచ్చిన తర్వాత గంగా జలం,పసుపు నీటితో కడిగి ఆపై పూజగదిలో ఉంచండి. ధన్వంతరి నామాన్ని ఉచ్చరిస్తూ పువ్వులతో పూజ చేయండి. ధూపం వేయండి. ఈ పవిత్రత భౌతిక సమృద్ధిని ఆధ్యాత్మిక కృపతో అనుసంధానిస్తుంది. జీవితంలో శ్రేయస్సును ఇచ్చే శక్తులను పెంచుతుంది.

# ఇంట్లో ఈ తప్పులు చేశారో జేష్టాదేవి తిష్టవేసుకుని కూర్చుంటుంది.. తస్మాత్ జాగ్రత్త..

వాస్తు శాస్త్రంలో ఇంటి నిర్మాణం, ఇంటిలో పెట్టుకునే వస్తువులు విషయంలో అనేక నియమాలు ఉన్నాయి. అయితే కొంత మంచి చాదస్తం అంటూ వాస్తు నియమాలను పాటించరు. దీంతో ఆ ఇంట్లో వాస్తు దోషాలు వస్తాయి. వాస్తు దోషాలు ఇంట్లో డబ్బులు అధికంగా ఖర్చు పెట్టడానికి.. తద్వారా పేదరికానికి దారితీయడానికి కారణమవుతాయి. కనుక ఇంట్లో డబ్బుకి ఇబ్బందులు ఉండకుండా పాటించాల్సిన వాస్తు నియమాల గురించి తెలుసుకుందాం.వాస్తు శాస్త్రం ప్రతి వ్యక్తి జీవితంలో చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. వాస్తు శాస్త్రం అనేక నియమాలను, నివారణలను సూచిస్తుంది. వాటిని పాటిస్తే జీవితంలో ఆనందం కలుగుతుంది. వాస్తు శాస్త్రం పాటించాల్సిన అనేక నియమాలను కూడా సూచిస్తుంది. ఇలా చేయడంలో విఫలమైతే వాస్తు దోషాలుకలుగుతాయి. వాస్తు దోషాల కారణంగా ఇంట్లో డబ్బు నిలవదు. పేదరికం ఏర్పడుతుంది. కనుక ఇంట్లో ఎల్లప్పుడూ పాటించాల్సిన కొన్ని వాస్తు నియమాల గురించి తెలుసుకుందాం.ఇంటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోండి లక్ష్మీదేవి ఎప్పుడూ మురికి ప్రదేశంలో నివసించదు. కనుక ఇంటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోండి. మురికిగా ఉన్న ఇళ్ళు ఆర్థిక నష్టానికి గురవుతాయి. కనుక ఇంటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంట్లో చెత్తను నిల్వ చేయకూడదు.డబ్బు ఉంచే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచండి. వాస్తు శాస్త్రం ప్రకారం డబ్బు ఉంచే ప్రదేశం ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలి. ఇంకా డబ్బుకు సంబంధించిన బిల్లులు, పనికిరాని కాగితాలను అక్కడ ఉంచకూడదు.కుళాయి నుంచి నీరు కారడం వాస్తు శాస్త్రం ప్రకారం ఎవరి ఇంట్లోనైనా కుళాయి నుంచి నీరు లీక్ అవుతుంటే.. అది గణనీయమైన ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కుళాయికి వెంటనే మరమ్మతు చేయించాలి. ఎందుకంటే నీరు లీక్ అయ్యే కుళాయి వాస్తు దోషాలకు కారణమవుతుంది . పేదరికానికి దారితీస్తుంది.

# జామ పండ్లు ఇలా ఎప్పుడైనా ట్రై చేశారా?

## ఒంట్లో కొలెస్ట్రాల్ వెన్నలా కరగాల్సిందే..



చెడు కొలెస్ట్రాల్ ఒక నిర్దిష్ట స్థాయికి మించి పెరగకుండా ఉండాలంటే మన దైనందిన జీవితంలో కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలి. అయితే చెడు కొలెస్ట్రాల్‌ను ఎలా నియంత్రించాలో చాలా మందికి అవగాహన ఉండదు. అయితే తక్కువ ధరకు లభించే జామతో ఈ సమస్యను తేలిగ్గా..ఒంట్లో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే కొన్ని ఆహార జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ ఒక నిర్దిష్ట స్థాయికి మించి పెరగకుండా ఉండాలంటే మన దైనందిన జీవితంలో కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలి. అయితే చెడు కొలెస్ట్రాల్‌ను ఎలా నియంత్రించాలో చాలా మందికి అవగాహన ఉండదు. అయితే తక్కువ ధరకు లభించే జామతో ఈ సమస్యను తేలిగ్గా తరిమికొట్టొచ్చు.క్రమం తప్పకుండా మందులు తీసుకోవడంతో పాటు రోజుకో జామ పండు తినాలని ఆరోగ్య నిపుణులు సైతం సూచిస్తున్నారు.జామ పండు ఆరోగ్యానికి చాలా మంచిదని అందరికీ తెలిసిన విషయమే. ముఖ్యంగా ఈ పండు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. అందుకే పోషకాహార నిపుణులు ఈ పండ్లను తినాలని సిఫార్సు చేస్తున్నారు. జామ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో పేరుకుపోయిన అదనపు చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. అంతే కాదు ఇది మంచి కొలెస్ట్రాల్ (%ఎణా%) ను పెంచుతుంది. ప్రతిరోజూ ఒక జామ పండు తినడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.జామ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్త నాళాలు మూసుకుపోకుండా నిరోధించవచ్చు. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఇది ట్రైగ్లిజరైడ్‌లను కూడా నియంత్రిస్తుంది. అంటే ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో ట్రైగ్లిజరైడ్‌ల స్థాయి తగ్గుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.బరువు తగ్గాలనుకునే వారు జామ పండ్లు తినవచ్చు. ఎందుకంటే ఇందులో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది అదనపు కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. జామ పండ్లలోని ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అంతే కాదు ఈ పండ్లలోని విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# వామ్మో.. జంక్ ఫుడ్‌తో వచ్చే ఈ వ్యాధుల గురించి తెలిస్తే.. మళ్లీ జన్మలో ముట్టరు..



జంక్ ఫుడ్ చాలా రుచికరంగా ఉంటుంది.. కాబట్టి దీనిని పెద్ద చాలా మంది ఎక్కువగా తింటుంటారు. మీరు కూడా నిరంతరం జంక్ ఫుడ్ తింటుంటే.. వెంటనే ఆపేయండి. లేకుంటే మీరు ఈ ఆరోగ్య సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. జంక్ ఫుడ్‌ను ఎక్కువగా తినడం వల్ల ఎలాంటి వ్యాధులు వస్తాయనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

వామ్మో.. జంక్ ఫుడ్‌తో వచ్చే ఈ వ్యాధుల గురించి తెలిస్తే.. మళ్లీ జన్మలో ముట్టరు..మారుతున్న కాలంతో పాటు మన ఆహారపు అలవాట్లు కూడా మారిపోయాయి. ఈ రోజుల్లో యువతరం జంక్ ఫుడ్ తినడానికి పిచ్చిగా మారుతోంది. చాలా మంది ఉదయం నుండి సాయంత్రం వరకు పదేపదే జంక్ ఫుడ్ తీసుకుంటున్నారు. ఈ ఫుడ్ రుచికరంగా ఉన్నప్పటికీ మన ఆరోగ్యానికి అత్యంత హానికరం. ఎందుకంటే ఇందులో మన శరీరానికి నష్టం కలిగించే అనారోగ్యకరమైన పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో పోషకాహార లోపం ఏర్పడుతుంది. జంక్ ఫుడ్‌లో చాలా కేలరీలు, కొవ్వు, చక్కెర, ఉప్పు, ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. కానీ పోషకాలు చాలా తక్కువగా ఉంటాయి. ఈ అలవాటు మిమ్మల్ని అనేక నయం చేయలేని తీవ్రమైన వ్యాధులకు గురి చేస్తుంది.పోషకాహార నిపుణుల ప్రకారం, జంక్ ఫుడ్‌లో ఉండే ట్రాన్స్ ఫ్యాట్స్, సాచురేటెడ్ ఫ్యాట్స్ రక్త నాళాలలో వాపును కలిగిస్తాయి. వాటిని ఇరుకుగా మారుస్తాయి. దీనివల్ల రక్త ప్రవాహానికి అంతరాయం ఏర్పడి, గుండెపోటు, స్ట్రోక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. జంక్ ఫుడ్ చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, రక్త నాళాలలో అడ్డంకులు ఏర్పరుస్తుంది. ఆరోగ్యకరమైన గుండె కోసం పండ్లు, కూరగాయలు, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం చాలా అవసరం.జంక్ ఫుడ్‌లో చక్కెర, కేలరీలు ఎక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. జంక్ ఫుడ్‌ను తరచుగా తీసుకోవడం వలన ఇన్సులిన్ ప్రతిస్పందన దెబ్బతింటుంది. టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది.జంక్ ఫుడ్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి కానీ పోషకాలు తక్కువగా ఉంటాయి. దీనివల్ల శరీరంలో అధిక కొవ్వు పేరుకుపోతుంది. ఇది ఊబకాయానికి దారితీస్తుంది. ఊబకాయం గుండె, ఊపిరితిత్తులు, ఎముకలు సహా అనేక అవయవాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.ప్రాసెస్ చేసిన, జంక్ ఫుడ్స్‌లో సోడియం అధికంగా ఉంటుంది. ఈ ఉప్పు మూత్రపిండాలపై అధిక ఒత్తిడిని కలిగిస్తుంది.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరించాలి : శాసనసభ్యులు యార్లగడ్డ



**గన్నవరం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఈ దేశంలో ఉంటున్న ప్రతి ఒక్కరూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నే అనుసరించాలని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కి ఇందులో మినహాయింపు ఉండదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సమీపంలోని వేంపాడు గ్రామంలో వేగ్నేశ రామకృష్ణ రాజు విరాళంతో నిర్మించిన మైక్రో ఫిల్టర్ బెడ్ ను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తో కలిసి శనివారం సాయంత్రం యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయమని అంబేద్కర్ ఆశయాలను ఆయన రాసిన రాజ్యాంగాన్ని జగన్మోహన్ రెడ్డి అనుసరించకపోవడం శోచనీయమన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి నీతిమాలిన రాజకీయాలు చేయటం వైసీపీ నాయకులకు తగదని హితవు పలికారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా రాదని ఆ విషయం తెలిసి కూడా అసెంబ్లీకి రాకుండా పారిపోవటం తగదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. రహదారుల అభివృద్ధిలో రఘురామకృష్ణంరాజు అందరికీ మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. తన చిరకాల మిత్రుడు వేగ్నేశ రామకృష్ణరాజు సొంత నిధులతో గ్రామస్తులకు సురక్షిత త్రాగునీటిని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పరంగా అట్టడుగుకు చేరిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని యార్లగడ్డ తెలిపారు.

# ఆర్‌సీయూఎన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా పరమేశ్వరరావు



**అమరావతి,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన రామనాథం పరమేశ్వర రావు ఐక్యరాజ్య సమితి రిసోర్స్ సెంటర్(ఆర్‌సీయూఎన్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించారు. ఈ మేరకు గౌహతిలోని రిసోర్స్ సెంటర్ కార్యాలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అశ్విని కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ బ్యాంకు ఛీఫ్ మేనేజర్‌గా పదవీ విరమణ చేసిన పరమేశ్వర రావు సమాజ సేవకే అంకితమయ్యారు. ప్రస్తుతం దక్షిణ భారతదేశ యూనెస్కో క్లబ్స్ ఫెడరేషన్ ప్రాంతీయ కోఆర్డినేటర్ గా, ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబీసీ ఉద్యోగుల సంఘానికి సలహాదారుగా వ్యవహరిస్తున్న పరమేశ్వరరావు గత 28 సంవత్సరంలు గా యూనెస్కో క్లబ్స్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నారు. విద్య, సైన్స్, సాంస్కృతిక, మహిళా సాధికారత రంగాలలో ఆయన నిరంతరం కృషి చేస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ స్థాయిలో ఆయన అనేక అవార్డులు అందుకున్నారు. ఐక్యరాజ్య సమితి రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఆయన రాష్ట్రంలోని యూనివర్సిటీ, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఐక్యరాజ్యసమితి(యూఎన్ఓ), యూనెస్కో .. వంటి అంతర్ జాతీయ సంస్థల సమాచారాన్ని అందచేస్తారు. ఈ సందర్భంగా పరమేశ్వర రావును పలువురు ప్రముఖులు, విద్యావేత్త లు, యూనెస్కో క్లబ్ నాయకులు , బ్యాంకు అధికారులు, సామాజిక కార్యకర్తలు అభినందించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం లో 665 మందికి వైద్య సేవలు



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 11 (వార్తాప్రభ):** "ఆరోగ్యమే మహాభాగ్యం" అంటూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి ! ఆనందంగా జీవించాలి ! అనే ఉన్నత ఆశయంతో, విలువలతో కూడిన వైద్య సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో శనివారం పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం లో 665 మంది కి వైద్య సేవలు అందించబడినవి. వారిలో కంటి వైద్య సేవలు పొందిన వారు 375 మంది,వీరిలో కంటిలోపములు ఉండి కళ్లజోళ్ళు అవసరమైన వారు 193 మంది ఉన్నారు. వీరికి త్వరలో జయప్రద ఫౌండేషన్ వారి ద్వారా కళ్ళజోళ్ళు అందజేయబడును. మరియు కంటి చూపు మందగించి ఆపరేషన్లు అవసరమైన వారు 100 మందిలో శుక్లములు ఉన్నవారు 82 మంది, పొరలు ఉన్నవారు 18 మంది.వీరందరికీ త్వరలో శంకర్ నేత్ర చికిత్సలయం విజయవాడ వారి వద్ద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆపరేషన్లు నిర్వహించబడునని జయప్రద ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కట్టా నరసింహారావు తెలియజేశారు. అలాగే జనరల్ వైద్య సేవలు పొందినవారు 290 మంది. మరియు షుగర్ , బిపి పరీక్షలు 375 మందికి నిర్వహించడమైనది. మరియు హిమోగ్లోబిన్ పరీక్షలు297 మందికి నిర్వహించి అవసరమైన వారికి ఉచితముగా మందులు అందజేయబడినవి. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, జిల్లెళ్ల సుధీర్ బాబు, కర్ల వెంకట నారాయణ, కొత్తపల్లి సతీష్ కుమార్, మాదినేని వెంకట్రావు,నవాబుపేట పిఎసిఎస్ చైర్ పర్సన్ చింత వెంకటేశ్వరరావు,(బుల్లి) గింజుపల్లి వెంకటయ్య, నంబూరు వెంకటేశ్వర్లు, జామ ఆనంద రావు, ఎల్వి రవికుమార్, కోనూరి అక్కయ్య గౌడ్, గోగినేని శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, ఫౌండేషన్ వాలంటీర్లు గ్రామంలో ఏఎన్ఎంలు, వివో ఏ లు, సహకార సంఘ సిబ్బంది,ఆశ వర్కర్లు, వివిధ హోదాల్లో ఉన్న గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కుమ్మరి కులవృత్తి దారులకు సంక్షేమ ఫలాలు అందజేసేందుకు కృషి...

## -కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్





**కాకినాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని కుమ్మరి శాలివాహన చేతి వృత్తిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేసేందుకు సాయి శక్తుల కృషి చేస్తామని ఏపీ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ప్రేరేపి ఈశ్వర్ చెప్పారు. కాకినాడ జిల్లా పర్యటనకు తొలిసారిగా శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహానికి విచ్చేసిన చైర్మన్కు, కార్పొరేషన్ డైరెక్టర్ భీమా వత్తుల సత్యనారాయణ, కాకినాడ కుమ్మరి శాలివాహన సంఘ అధ్యక్షుడు పసలపూడి ప్రసాద్ రావు, కార్యదర్శి దాలిపర్తి శ్రీనివాసరావు లతోపాటు సంఘ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బోటు క్లబ్ వద్ద గల శాలివాహనుల ఆడపడుచు కవయిత్రి మొల్లమాంబ విగ్రహానికి ఈశ్వర్ పూలమాలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తిపై ఆధారపడి జీవించే సామాజిక వర్గీయులకు వృత్తి పనిముట్లు పరికరాలు మట్టి మంజూరుకు కృషి చేస్తామన్నారు.50 ఏళ్లు నిండిన వారికి సామాజిక భద్రత పింఛన్,ప్రతి జిల్లాలో కుమ్మరి శాలివాహన భవనం ఏర్పాటు వంటి అంశాలను ఎప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనంతరం సామర్లకోట, పెద్దాపురం, జగ్గంపేట, నీలాద్రి రావు పేట ఇలలోని కుమ్మరి శాలివాహన వృత్తిదారుల అను కలుసుకొని వారి సమస్యలను కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ప్రకాష్ రావు, విశ్వనాథం, దుర్గాప్రసాద్, న్యాయవాది చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం, పీపీపీ కాలేజీల వ్యవహారంలో వైసీపీ దుష్పచారంపై సీఎం చంద్రబాబు విమర్శలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 30 మాడ్యులర్ కంటైనర్లతో 120 దుకాణాలను ఏర్పాటు చేసి వీధి వ్యాపారులకు స్థిర వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించింది. వీటిని వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా లబ్ధిదారులైన దుకాణదారులతో మాట్లాడారు. అనంతరం సీఎం మాట్లాడుతూ..."నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌లో దుకాణాలు పొందిన 120 మంది ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్‌లు అయ్యారు. 18 ఏళ్లకు పైగా వీధి వ్యాపారాలు చేసి ఇప్పుడు అత్యాధునిక దుకాణాలు పొంది వ్యాపారాలు చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను. మహిళలు, దివ్యాంగులు, వెనకబడిన వర్గాలకు ఈ దుకాణాలను అత్యంత పారదర్శకంగా కేటాయించాం. గతంలో అపరిశుభ్రమైన పరిస్థితుల్లో వ్యాపారాలు చేసుకునే స్థితి నుంచి ఇప్పుడు అత్యాధునిక దుకాణాల ద్వారా వ్యాపారం చేసుకునే సౌలభ్యం మీకు కలిగింది. కొనుగోలుదారులకు అన్ని వస్తువులూ ఒకే చోట లభించేలా ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ ప్రాంతం ఏర్పాటు అయ్యింది. ఎవరైనా ఒక వస్తువు కొనుగోలు చేయాలంటే ఎక్కడికీ వెళ్లకుండా ఒకే చోట ఉండేలా ఏర్పాటు చేయటం అభినందనీయం. రూఫ్ టాప్ సీటింగ్, వైఫై లాంటి ఏర్పాట్లు చేయటం సంతోషంగా ఉంది. ఈ వినూత్న ప్రయత్నం చేసిన మంత్రి నారాయణ, పురపాలక శాఖ, మెప్మా అధికారులను అభినందిస్తున్నాను. ఈ తరహా వినూత్న ఆలోచనలు, ప్రయత్నాలు మరిన్ని జరగాలి. అని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి కార్యక్రమాలు..**

కూటమి ప్రభుత్వం పేదలు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ద్వారా నెల్లూరుకు ముందుగానే దీపావళి వచ్చిందని.. ఈ వెలుగులు శాశ్వతం చేస్తామని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో ఆధునిక దుకాణాలను ఏర్పాటు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. నెల్లూరు మైపాడు గేట్ వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ఏర్పాటు చేసి తొలిసారి ఓ మంచి ప్రయోగం చేశామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. 120 మంది చిన్నపారిశ్రామిక వేత్తలుగా మొదటి అడుగు వేశారని.. మీరు మరింతగా ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి అభిలాషించారు. రాష్ట్రంలో డ్వాక్రా, మెప్మా సంఘాలకు చెందిన 1 లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామని అన్నారు.

**వీధి వ్యాపారాలు చేసే మాకు శాశ్వత దుకాణాలు: మహిళా లబ్ధిదారులు..** నెల్లూరు మైపాడు గేట్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌లో దుకాణాలు దక్కించుకున్న మహిళలు అమితానందాన్ని వ్యక్తం చేశారు. మహిళా వ్యాపారులతో ముఖ్యమంత్రి అమరావతి నుంచి వర్చువల్‌గా మాట్లాడి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ స్మార్ట్ దుకాణాలు వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయన్న అంశాలను వారి నుంచే అడిగి తెలుసుకున్నారు. దుకాణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీధి వ్యాపారాలకు సైతం కిరాయి చెల్లించుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తమకు ఈ దుకాణలు ఇచ్చి ఆదుకుని తమ జీవితాల్లో వెలుగులు నింపిందని లబ్ధిదారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పేదలు, మధ్యతరగతి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకే ప్రభుత్వం కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ లో దుకాణాలు పొందిన మహిళా వ్యాపారులు వాటి హక్కు పత్రాలను చేతుల్లో పట్టుకుని ముఖ్యమంత్రికి చూపించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా నిత్యావసరాలతో పాటు వివిధ వస్తువుల ధరలు తగ్గాయని రెండు శ్లాబ్‌లతో ప్రజలపై భారం తగ్గిందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ కూడా కర్నూలుకు వచ్చి ఈ అంశాలను ప్రజలకు వివరిస్తారని ముఖ్యమంత్రి తెలిపారు.

# జాగృతి పథకం పేదలకు ఎంతగానో ఉపయోగం

## -11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం..

● పామర్రు తహశీల్దారు కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా జడ్జి.. జాగృతి పథకం అమలుపై ఆరా..!

**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ప్రవేశపెట్టిన జాగృతి అనే పథకం ద్వారా ఉచిత సలహాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని గుడివాడ మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, పదకొండవ జిల్లా అదనపు జడ్జి శ్రీ జి సుబ్రహ్మణ్యం గారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాసంస్థ వారి ఉత్తర్వులు మేరకు గుడివాడ మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా జడ్జి జి. సుబ్రహ్మణ్యం శుక్రవారం సాయంత్రం పామర్రు తహశీల్దార్ కార్యాలయమును సందర్శించడం జరిగినది. ఇందులో భాగముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారు ప్రవేశపెట్టిన జాగృతి అనే పథకం క్రింద పేదలకు అందుతున్న ఉచిత సహాయములు మరియు వారికి అందుతున్న న్యాయ సేవలు గురించి ఆరాతీయడం ఈ క్రమంలో రెవెన్యూ సేవలు ప్రజలకు సకాలములో అందుతున్నవో లేవో అని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి జి. రవికాంత్, ఎస్సై రాజేంద్రప్రసాద్



మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా బాణసంచా నిల్వచేసిన, తయారు చేసిన, అమ్మిన కఠిన చర్యలు - గుడివాడ రూరల్ పోలీస్



**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ సాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుడివాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వి.ధీరజ్ వినిల్ పర్యవేక్షణలో గుడివాడ రూరల్ సి.ఐ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజాము బొమ్ములూరు గ్రామంలో కార్డెన్ అక్రమంగా నేల టపాసులు, ఉల్లిపాయ టపాసులు తయారు చేసే వారిపై కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడమైనది. దీనిలో నాలుగు మూటలు ఉల్లిపాయ టపాసులు, దానిని తయారు చేసేందుకు ఉపయోగించే సామాగ్రి మరియు ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేయడమైనది. ఈ సందర్భంగా అక్రమంగా ప్రజల ప్రాణాల ప్రమాదం తెచ్చే విధంగా ఎవరైనా మందు గుండు సామాగ్రి ఉపయోగించిన, తయారుచేసిన నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని గుడివాడ రూరల్ సీఐ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వరరావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ ఎస్సై ఎన్. చంటిబాబు, ట్రైనీ ఉమెన్ ఎస్సై కుమార్ టి. లోకేశ్వరి, గుడ్లవల్లేరు ఎస్సై పి. సత్యనారాయణ, గుడ్లవల్లేరు ట్రైనీ ఎస్సై పి దుర్గా ఆంజనేయులు మరియు 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ వారిచే "అన్నదానం"

**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** యోగ గురువులు, సామాజికవేత్త గుడివాడ మున్సిపల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు నవోదయ శ్రీనివాస్ సతీమణి కంచర్ల శివలీల అకాల మరణం నేపథ్యంలో శనివారం పెద్దకర్మ సందర్భంగా మున్సిపల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గుడివాడలో ఏ సేవా కార్యక్రమం చేసిన తనవంతు సహాయం అందించడమే కాకుండా ఎంతోమందికి యోగ పై అవగాహన కలిగిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించిన వ్యక్తి శ్రీనివాస్, అటువంటి వ్యక్తికి తీరని లోటుగా ఆ ఇంట విషాదం నెలకొనడం తమకు ఎంతో దుఃఖాన్ని కలిగించిందని తెలియజేశారు. ముఖ్యముగా కంచర్ల శివ లీల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నేడు తమ వంతుగా ఈ సేవా కార్యక్రమానికి నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గఫార్, కొత్త సుబ్బారావు గజవల్లి బాలకృష్ణ,



గుప్తా, వేముల కుటుంబరావు, రవ్వ హేమంత్ ఫణీంద్ర కుమార్, రవ్వ స్వామి వల్లంకొండ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ॥ 50,409/- లు విరాళం

## -దాతలను ప్రత్యేకంగా అభినందించిన దేవస్థానం ఈ.ఓ. కె.వి. గోపాలరావు..



**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన భక్తులకు మరియు దూరప్రాంత భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు బేతవోలు వాస్తవ్యులు కీర్తిశేషులు సానా సీతారామయ్య -గోవర్ధనమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ సానా సాంబశివరావు -అరుణ కుమారి దంపతులు శాశ్వత అన్నదాన పథకంనకు రూ.50,409/- అక్షరాల యాభై వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు విరాళముగా అందజేసియున్నారు. ఈ సందర్భంగా విరాళాధాతలకు ప్రత్యేక పూజా కార్యక్రమంలు నిర్వహించి శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో వేద మంత్రములతో ఆశీర్వచనం గావించి ప్రసాదములు అందజేసియున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి కందులు వేణుగోపాలరావు మాట్లాడుతూ దానములలో కెల్లా అన్నదానం గొప్పదని, తల్లిదండ్రుల యొక్క పేరున శాశ్వత అన్నదాన పథకంనకు విరాళం అందజేసిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. సదరు సొమ్మును శ్రీ స్వామివారి దేవస్థానం పేరున శాశ్వత అన్నదాన పథకం నాకు ఎఫ్డిఆర్ గా జమ కట్టుబడినని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామి వేదాంత అప్పలా చార్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దైవసేవకుల దినోత్సవం



**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** దైవసేవకులు సమాజములో శాంతి, సహనము, ప్రేమ తత్వము పెంపొందించుటలో సారధులుగా ఉండాలని, దేశక్షేమముకొరకు ప్రపంచ శాంతి కొరకు ప్రార్థించి ప్రభోధించాలని కారుణ్య ఫౌండేషన్ అధ్యక్షులు డా. నేలపాటి శామ్యూల్ అన్నారు. అంతర్జాతీయ దైవసేవకుల దినోత్సవం సందర్భంగా స్థానిక సేవకులను కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లార్సన్ శామ్యూల్, విద్యాసాగర్, జాన్ కుమార్, ఫిలిప్, రత్నకిషోర్, జోసెఫ్ రత్నకుమార్, చంద్రపాల్, కిరణ్ గాంధీ, అబ్రహం, సురేష్ మరియు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హంసలదీవి రోడ్డు లోని ముళ్ళపొదలను తొలగించండి




**కోడూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** కోడూరు నుంచి దింటిమేరక మీదగా హంసలదీవి వెళ్లే ప్రధాన రహదారి కి ఇరు ప్రక్కలా ఉన్న ముళ్ళపొదలను తొలగించాలని వాహనదారులు కోరుచున్నారు. దింటి మెరక గ్రామం నుంచి తిరుపతమ్మ గుడి వద్ద వరకు ప్రధాన రహదారికి ఇరుప్రక్కల ముళ్ళ చెట్లు బాగా పెరిగిపోయి, రోడ్డుపైకి రావడంతో రోడ్డుపై ప్రయాణం ఇబ్బందికరంగా ఉందన్నారు. రాత్రి సమయంలో అయితే ద్విచక్ర వాహనాలపై ప్రయాణించలేకున్నామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ముళ్ళపొదలను వెంటనే తొలగించాలని కోరుచున్నారు.

# రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ నెరసు రాజలక్ష్మి



**కంకిపాడు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో మండల పరిషత్ కార్యాలయమునకు వెళ్లే రహదారిని సుమారు 23 లక్షల నిధులతో నిర్మించే సిసి రోడ్డు పనులకు ఎంపీపీ నర్సు రాజ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మండలంలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డి. కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కొండా నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పులి శ్రీనివాసరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శనివారం విజయవాడ కనకదుర్గమ్మ తల్లి నూతన పాలకవర్గం అధ్యక్షులుగా గాంధీ కి పాలకవర్గం సభ్యులకు రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర తో కలిసి ప్రమాణ స్వీకారం చేసిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం..

**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :**

# అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ ఇవ్వాలి

## – గుంటూరు జిల్లా ఐ&పిఆర్ డిడికి నిమ్మరాజు వినతి



**గుంటూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలను గౌరవిస్తూనే అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు కోరారు. సమాచార, పౌర సంబంధాల శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తన చిరకాల మిత్రుడు ఎల్.రమేష్ ను గుంటూరులోని కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అత్యధికంగా జర్నలిస్టులు వుండేవారని, 1981 నుంచి 1999 వరకు తాను 10 ఏళ్లపాటు అక్రెడిటేషన్ కమిటీ, దాడుల నివారణ కమిటీలలో సభ్యునిగా వ్యవహరించానని గుర్తుచేశారు. ఆ సమయంలో డీపీఆర్వోలుగా సేవలందించిన ఎ.విఠల్ రావు, ఎల్.స్వర్ణలత, ఎస్.లాల్ జాన్ తదితరులు, ఏఒక్కరు కూడా తనకు అక్రెడిటేషన్ కార్డు లేదనకుండా పాత్రికేయులకు ఎంతగానో సహకరించారని తెలిపారు. అలాగే నాటి కలెక్టర్లు, ఆర్టీసీ ఉన్నతాధికారులు సహకరించారు. సుదీర్ఘకాలం తర్వాత ఇపుడు కమిటీలు ఏర్పాటవుతున్నందున అర్హులకు జీవోలు అడ్డువస్తే ఆలోచించి, పరిశీలించి, తక్షణం తగిన నిర్ణయం తీసుకునే అవకాశం వుందన్నారు. గతంలో తాము ఇదే రీతిలో వ్యవహరించామని ఆయన పేర్కొన్నారు. 1999–2001 మధ్య తాను విశాఖపట్నంలో పనిచేస్తున్నపుడు తొలుత ఎ.వి.నరసింహులు, ఆపై ఎల్.స్వర్ణలత డీపీఆర్వోలుగా పనిచేస్తే, రమేష్ ఏపీఆర్వోగా పనిచేశారని నిమ్మరాజు గుర్తుచేశారు. ఆ సమయంలో తాను అక్కడ కూడా అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా పనిచేశానన్నారు. 1996లో ఏపీఆర్వోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రమేష్ 2004 వరకు విశాఖలోనూ, ఆపై డివిజనల్ పీఆర్వో, డీపీఆర్వో, అడిషనల్ డైరెక్టర్ గా గత నెల వరకు ఉత్తరాంధ్రలో పనిచేస్తూ జర్నలిస్టులతో సన్నిహితంగా మెలిగారని నిమ్మరాజు తెలిపారు. గత 35 ఏళ్లుగా కార్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఇటీవల కొంతకాలం ఇంచార్జ్ డీపీఆర్వోగా, ప్రతి జర్నలిస్టు కు సహకారిగా పనిచేస్తూ వచ్చిన డివిజనల్ పీఆర్వో శ్యామ్ ను ఈ సందర్భంగా నిమ్మరాజు అభినందించారు.

# పంతం వారి పెళ్లి సందడికి విచ్చేసిన సీఎం చంద్రబాబు,డి సీఎం పవన్ కళ్యాణ్

- కమనీయంగా.. రమనీయంగా కళ్యాణం... ● దుర్గమ్మ సన్నిధిలో ఒక్కటైన పంతం సందీప్ శ్రీలేఖ జంట





**కాకినాడ రూరల్,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు కాకినాడ రూరల్ జనసేన యువనేత పంతం సందీప్ శ్రీలేఖ వివాహ వేడుక విజయవాడ మంగళగిరి సీకే కన్వెన్షన్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఎమ్మెల్యే నానాజీ శ్రీమతి అరుణ లను ఆప్యాయంగా పలకరించి కుమారుడు పంతం సందీప్ శ్రీలేఖ లకు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ పెళ్లి మండపం పైకి రాగానే ఓజి. ఓజి. పవర్ స్టార్ అంటూ జన సైనికులు కేరింతలు కొట్టారు. కాకినాడ రూరల్ నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి ప్రజా ప్రతినిధులు, జనసైనికులు వేలాదిక తరలివచ్చారు.వచ్చిన వారికి పసందైన వంటకాలతో నోరూరించే రుచులతో వివాహ భోజనంబు వింతైన వంటకంబు అనే విధంగా చక్కటి ఏర్పాట్లను చేసి వచ్చిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే నానాజీ వారి కుటుంబ సభ్యులు పేరు పేరునా పలకరిస్తూ ఆప్యాయంగా మర్యాదలు చేశారు. బెజవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ కొలువై ఉన్న ఈ నగరంలో ఆమె కరుణాకటాక్షాలతో ఒక్కటైన జంటను వచ్చిన ప్రతి ఒక్కరు నిండైన మనసుతో ఆశీర్వదించారు. మన గోదావరి జిల్లాలో నుండి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, పేరా బత్తుల రాజశేఖర్, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్,నారా లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు,వరుపుల సత్యప్రభ,సీనియర్ రాజకీయ నాయకులు కెవిపి రామచంద్రరావు, కాకినాడ రూరల్ జనసైనికులు, జర్నలిస్టులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీఎంఆర్డీఏ కమిషనర్ కు అభినందనలు తెలిపిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు





**విశాఖపట్నం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ గా పనిచేస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా బదిలీ అయిన కె.ఎస్.విశ్వనాథన్ ను పలు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. శుక్రవారం సిరిపురం జంక్షన్ లోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఆయనను కలిసి మాట్లాడారు .గతంలో విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ,జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ , వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ గా అందించిన సేవలను ఆయనతో చర్చించారు. ముఖ్యంగా జాయింట్ కలెక్టర్ గా అప్పట్లోనే ఉన్న రైతు బజార్లలో లాటరీపై నిజమైన రైతులకు అందే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. .పౌరసరఫరాల శాఖలో అవకతవకలపై చర్యలు, ప్రభుత్వ భూముల రక్షణకు తీసుకున్న చర్యలను ఆయనకు గుర్తు చేశారు . గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రతిపాదన ముందుకు వచ్చినప్పుడు 45 ఎకరాలను పైగా భూములను సేకరించి వారికి స్థలాలు ఇవ్వడం కోసం ప్రభుత్వానికి పంపించి తొలి ఫైల్ మీదనే ఆయనకు చెప్పారు.మెట్రోపాలిటన్ కమిషనర్ గా సిరిపురంలో వీఎంఆర్డీఏ డెక్ ,తదితర ప్రాజెక్టులు ,మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలు పారదర్శకంగా స్వీకరణ, కైలాసగిరిపై స్కై పాత్ ఏర్పాటు లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆయన హయాంలోనే పూర్తిగా అవడం అభినందనీయమని ఆయనకు తెలిపారు ముఖ్యంగా సమాచార ,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా నాన్ ఎంప్యానెల్ దినపత్రికలకు, 10వేల లోపు సర్కులేషన్ గలిగిన ఎంపెనెల్ దినపత్రికలకు ప్రెస్ అక్రెడిటేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన దృష్టికి తెచ్చారు .దాంతోపాటు పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల స్థలాలు , మిగతా స్థానిక పత్రికలు కూడా ప్రకటనలు జారీ చేసి సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు . నిజాయితీ కలిగిన డైనమిక్ అధికారిగా నగర ప్రజలలో తమకు ఎంతో పేరు ఉందని ఆయన దృష్టికి తెచ్చారు . దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలను అధ్యయనం చేసి వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ ఎంప్యానెల్ట్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ .రామచంద్రరావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. చంద్రమోహన్, సీనియర్ జర్నలిస్టులు బాలభాను, దొండా రమేష్, ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్ ,లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్. అబ్బాస్, ఎం .శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యానికి మూల విరాట్ జగన్...

- కల్తీ మద్యం కుట్ర దారులను ప్రోత్సహించిన చరిత్ర జగన్ ది.
- తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ....



**అమరావతి,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** జగన్ చేసిన అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో బ్యాచ్ పీహెచ్డీ చేశారని ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ తెలిపారు అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే పలువురిని అరెస్టు చేశారని. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలపై ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కల్తీ మద్యాల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నాయకులు దాసరి పల్లి జయచంద్ర రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను పార్టీ నుండి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు ఇవి ప్రభుత్వ, పార్టీ నిబద్ధతకు నిదర్శనమని. ఎవరో ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టేలా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని వాస్తవాలను వక్రీకరించి జగన్ మద్యం కుంభకోణంలో కొండత దోపిడీని కప్పిపెట్టు కొనే కుట్ర జరుగుతుందని ఆయన విమర్శించారు వైసీపీ హయాంలో విజయవాడలో మీ పార్టీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సంబంధించిన బార్ లో కల్తీ మద్యం వల్ల ఆరుగురు చనిపోతే జగన్ సమర్థించాడని ఆనాడు మల్లాది విష్ణుని ఎందుకు సస్పెండ్ చేయలేదని ఆయన ప్రశ్నించారు మీకు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టి కదా అని ఆయన ప్రశ్నించారు తీవ్రంగా మండిపడ్డారు 2014 లో గవర్నర్ పాలన సాగుతున్న సమయంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల వైసీపీ అభ్యర్థులు కల్తీ మద్యంతో అమాయకులను చంపేశారని, కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నాలుగు కేసులు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై ఆరు కల్తీ మద్యం కేసులు నమోదయ్యాయని ఆయన ఆరోపించారు కాకాణి గోవర్ధన్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కల్తీ మద్యం వల్ల సర్వేపల్లిలో బడుగుడు, కావలిలో ఒకడు ప్రాణాలు కోల్పోయారని వందలాది మంచి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని ఆయన విమర్శించారు గత ఐదు సంవత్సరాల పాటు మద్యంలో నాణ్యతను గాలికి వదిలేసి నేడు జగన్ రెడ్డి డ్రామాలాడుతున్నాడని ఆయన విమర్శించారు వైసిపి హయాంలో మద్యం రేట్లు పెంచడం వల్ల మద్యానికి బానిసైన వ్యక్తులు శానిటైజర్ త్రాగి. 48 మంది చనిపోయారని. నేడు కల్తీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయారని సాక్షి తప్పుడు రాతలు రాస్తుందని ఆయన విమర్శించారు మద్యం బాటిల్ పై క్యూ కోడ్ స్కాన్ చేస్తే మద్యం క్వాలిటీతో పాటు ఎక్కడ తయారు చేశారో తెలుస్తుందని ఆయన తెలిపారు కల్తీ మద్యంలో నిందితులు గా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వైసీపీ పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని ఆయన ప్రశ్నించారు మీరు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టి కదా...? సస్పెండ్ చేయలేదు అని ఆయన విమర్శించారు జై బ్రాండ్ మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై బెంగళూరు తో పాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్ లు నిర్ధారించాయని అయినా వారిపై జగన్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన విమర్శించారు మీరు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టి కదా అని ఆయన ప్రశ్నించారు గత ఐదేళ్ల కల్తీ మద్యంతో దోచుకున్న డబ్బులలో ఆఫ్రికాలో సునీల్ రెడ్డి చెవిరెడ్డి ద్వారంపూడి వైసీపీ నేతలు వ్యాపారాలు చేశారని ఆయన తెలిపారు మీయొక్క ఆఫ్రికా నేరాలను చంద్రబాబుకు అంటగట్టి సాక్షిలో బ్యానర్ ఐటమ్ గా రాస్తే నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదని ఆయన తెలిపారు జగన్ ఐదేళ్ల పాలనలో విషపూరిత మద్యం తయారుచేసి 3500 కోట్లు కొల్లగొట్టారని జగన్ రెడ్డి పాలనలో మద్యం తాగిన వారు నరాల వ్యాధి కిడ్నీ వ్యాధులు కాలేయాం వ్యాధులతో 30 వేల మంది పేదలు మరణించారని ఆయన విమర్శించారు ఇలాగే విషపూరిత మద్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మంది అనారోగ్యంతో ధ్వంసమయ్యారని జగన్ పాలెం లో 40లక్షల బిల్డ్ షాపులు నడిచాయని ఆయన విమర్శించారు కూటమి ప్రభుత్వంలో బెల్ట్ షాపులు నడిపే వారిపై ఐదు లక్షల జరిమానా విధించి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు ప్రభుత్వ ఆదాయం కంటే ప్రజల ప్రాణాలు ముఖ్యమైన భావించి నూతన మద్యం పాలసీని తమ ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రములో కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించామని, విశాఖపట్నం కాకినాడ గుంటూరు కర్నూలు చిత్తూరులో నూతన పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి మద్యాన్ని పరీక్షించి కల్తీ నివారించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు దేశంలోని ఏ రాష్ట్రములో కూడా లేనివిధంగా ఈ ఎన్ఏని 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని. విస్కీ బ్రాందీ జిన్ వోడ్కా ను 9 రకాలుగా పరీక్షిస్తున్నామని రమ్ము తొమ్మిది రకాలుగా పరీక్షలు బీర్ ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని, శాంపిల్ పరీక్షలను ముడి సరుకు బ్లెండ్ బాటిలింగ్ సహా డిపోలలో కూడా పరీక్షలు చేస్తున్నామని ఆయన తెలిపారు మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టిలరీలు డిపోలో మద్యం షాపులు బార్లలో కూడా ఆకస్మాక తనిఖీలు నిర్వహించి శాంపిల్స్ ను సేకరించి పరీక్షిస్తున్నామని ఆయన తెలిపారు 2014 బి 2019 మధ్యలో కూడా కల్తి మద్య మరణాలు రాష్ట్రంలో సంభవించలేదని. నేడు కూటమి ప్రభుత్వంలో కూడా కల్తీ మద్యం మరణాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పాతర్ల రమేష్ తెలిపారు

# రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది



(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, పంటల వైవిధ్యంతో రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యం అని, ప్రధాని మోదీ దృష్టిలో ప్రతి రైతు సమృద్ధి భవిష్యత్తు చిహ్నం అని చెప్పారు. పీఎం ధన్ %–% ధాన్య కృషి యోజనలో రాష్ట్రంలో ఎంపికైన అల్లూరి సీతారామరాజు, అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య జిల్లాలలో రానున్న ఆరు సంవత్సరాలు అవస్థాపన సౌకర్యాలపై దృష్టిపెట్టి వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పత్తుల పెంపు, నాణ్యతపై దృష్టి, పంట అనంతరం నష్టాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా వివిధ పథకాల ద్వారా ప్రోత్సాహం అందిస్తారు అన్నారు. పప్పు ధాన్యాల ఉత్పత్తి–ఉత్పాదక పెంచటంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటారు అని తెలిపారు. దేశంలో ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆహార అలవాట్లు మారిన నేపథ్యంలో ప్రోటీన్ తో కూడిన పప్పు ధాన్యాలను ప్రజలకు అందచేయటానికి పప్పుధాన్యాల మిషన్ ద్వారా పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించనున్నారన్నారు.

**చివర గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..** రైతులు సాగుచేసిన పప్పు ధాన్యాలను చివర గింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అధిక దిగుబడి విత్తనాలు, ఆధునిక సాంకేతిక సాయం, మార్కెట్ అనుసంధానం లభించనుందని అన్నారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలనే సంకల్పంతో ఈ పథకాలు ప్రారంభించారని తెలిపారు. పంట నష్టాలకు భరోసా %–% మార్కెట్ సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులను ఆనందంగా ఉంచడానికి అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ముందుకు వెళుతున్నాం అన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని బర్లీ పొగాకును రూ.270 కోట్ల తో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయటం జరిగిందని, మామిడి ,కోకో , ఉల్లి ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసిందన్నారు. రైతుల నుంచి సీసీఐ ద్వారా సక్రమంగా పత్తి కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

**పంటల మార్పుకు రైతులు ముందుకు రావాలి..**రైతులు ఒకే విధమైన పంటలను సాగు చేయకుండా ప్రకృతి సాగు పద్ధతులను అవలంబించాలన్నారు. విదేశాలకు ఎగుమతులకు వీలుగా పంట ఉత్పత్తుల్లో నాణ్యతను పెంపొందించే సాగు విధానాలను పాటించాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అవసరమైన పూర్తి సహాయ సహకారాలను నిరంతరం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలని, ధాన్య పంటలతో పాటు పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాని గారి లక్ష్యం అని మంత్రి అన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, పంటల వైవిధ్యాన్ని పెంచి, ఆదాయాలను రెట్టింపు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు కష్టానికి గౌరవం ఇవ్వడం, మార్కెట్ సదుపాయాలు కల్పించడం, పంట నష్టాలకు భరోసా ఇవ్వడం ఇవన్నీ మా ప్రభుత్వ ప్రాధాన్యతలు అని తెలిపారు.

# కల్తీ మద్యం నివారణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం

- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

(మొదటిపేజీ తరువాయి)

చెప్పే జగన్ రెడ్డి ఆరోపణలు చేయడం కాదు.. నిరూపించాలి. సాధారణ మరణాలను సైతం మద్యానికి లింక్ చేస్తున్నారు. చనిపోయిన ప్రతి కేసులోనూ ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోస్టు మార్టం చేస్తున్నాం. ఎవరు ఎక్కడ ఎలా చనిపోయినా మద్యానికి లింక్ చేయమని జగన్ రెడ్డి వైసీపీ నేతలకు చెప్పడం సిగ్గుచేటు. శవ రాజకీయాలు జగన్ రెడ్డికి అలవాటుగా మారిపోయింది. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సంతకాలు సేకరించాడు. బాబాయిని చంపి ముఖ్యమంత్రి అయ్యాడు. మీ అరాచకాలను చూసి ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా తప్పుడు ప్రచారాలు మానుకోవడం లేదు. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ ఉపేక్షించబోం. కేసులో ఎవరు భాగస్వాములున్నా వదిలిపెట్టబోం. ప్రజల్ని భయాందోళనలకు గురి చేయాలనుకుంటే మాత్రం వదిలిపెట్టబోం. ఏదైనా సమాచారం ఉంటే ముందుకొచ్చి అందించండి. చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అంతే కానీ గుడ్డకాల్చి మొహాన వేసి పారిపోతామంటే వదిలిపెట్టం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి షాపులోనూ త్వరలోనే మూకుమ్మడి సోదాలు నిర్వహిస్తాం. అక్రమాలు బయటపడితే షాపు లైసెన్సుని పూర్తిగా రద్దు చేస్తాం. ఉద్దేశ్యపూర్వకంగా వైసీపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని ఇప్పటికే పలు ఘటనల్లో అర్థమైంది. తప్పుడు ఆరోపణలు చేస్తే వదిలి పెట్టేది లేదు. కల్తీ మద్యాన్ని ప్రజలెవరైనా గుర్తించే విధంగా APTATS యాప్ రూపొందించాం. బాటిల్ పై ఉండే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్‌కు చెందిన ప్రతి సమాచారం తెలుసుకోవచ్చు. తయారైన చోటు, బ్యాచ్, డిపో, ఏ షాపుకు చేరింది అనే ప్రతి వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. ప్రజలు ఛీ కొట్టినా పేర్ని నానికి బుద్ధి రాలేదు. పోలీసులపైనే తిరుగుబాటు చేయడం దుర్మార్గం. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలనే లక్ష్యంతోనే పేర్నినాని వ్యవహరిస్తున్నాడు. చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులు.. పోలీసులపై దాడి చేయాలనుకోవడం సిగ్గుచేటు. ఇష్టానుసారం మాట్లాడుతామంటే వదిలిపెట్టం. కనుసైగ చేస్తే లేపేయాలి అంటున్న పేర్ని నాని.. మేము కన్ను కొడితే మావాళ్లను నువ్వు తట్టుకోగలవా? మాది ధర్మబద్ధంగా నడచుకునే పార్టీ కాబట్టే మేము సంయమనం పాటిస్తున్నాం. 2014లో కల్తీ మద్యం కేసులో బాటిల్ స్వాధీనం చేసుకుంటే..

ఆ బాటిళ్లను పేర్ని నాని పగలగొట్టినందుకే గతంలో జైలుకు వెళ్లొచ్చాడు. ఆ విషయం చెప్పకుండా.. తానేదో స్వతంత్ర సమరయోధుడు అన్నట్లు మాట్లాడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు.

# పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరిని సత్కరించిన బి.బి.ఏ.



**విజయవాడ, అక్టోబరు 11 (వార్తాప్రభ) :** బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.కే. భాష, బిజెపి లీగల్ సెల్ సభ్యులు అయిన ముప్పల జయప్రకాష్ మరియు ఇతర సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సుజనా చౌదరి ని వారి నివాసం వద్ద శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్‌లో జరగబోయే సెమీ దీపావళి వేడుక మరియు నరకాసుర వధ కార్యక్రమం కు ఎమ్మెల్యే ని ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ, అసోసియేషన్ ప్రస్తుత పరిస్థితిని కూడా ఏ.కే. భాష వివరించారు. దీనికి ఎమ్మెల్యే సుజనా చౌదరి సానుకూ లంగా స్పందించి, ఆ రోజున తాను అందుబాటులో లేకపోయినా, తదుపరి కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. బెజవాడ బార్ ప్రెసిడెంట్ మరియు ఇతర సభ్యులు కలసి ఎల్లవేళలా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజాసేవలో అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి ని సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.

# జగన్ కుమార్తె పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్దం, కీలక చర్చలు..!?

(మొదటిపేజీ తరువాయి)



ఉన్నత విద్య పూర్తి చేసుకున్నారు.

**అంగీకరిస్తారా..?..** సింగపూర్ లోని ప్రముఖ సంస్థలో అత్యున్నత స్థాయిలో ఉద్యోగం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసుకోవటంతో పాటుగా 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జగన్ ఇక తిరిగి రాజకీయంగా పూర్తి సమయం కేటాయించేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. వ్యాపారాలను .. కుటుంబ వ్యవహారాలను భారతి పర్యవేక్షిస్తున్నారు. ఈ సమయంలో జగన్ కుమార్తె రాజకీయంగా ఎంట్రీ పార్టీ భవిష్యత్ కు అవసరమని.. ప్రస్తుత జగన్ లండన్ పర్యటనలో ఈ మేరకు నిర్ణయం జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే జగన్ కుమార్తె వచ్చే ఎన్నికల్లో కడప నుంచి ఎంపీగా బరిలో ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరి.. పార్టీలో చర్చ జరుగుతున్నట్లుగా జగన్ తన కుమార్తెలను రాజకీయాల్లోకి తీసుకొస్తారా.. వారు ఆసక్తిగా ఉన్నారా.. అంగీకరిస్తే.. వారి ఎంట్రీ ఎలా ఉంటుందీ... ఎలాంటి ప్రభావం చూపిస్తారనేది ఇప్పుడు పార్టీలో ఆసక్తికరంగా మారుతోంది.

# 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

(మొదటిపేజీ తరువాయి)

త్రిపురసుందరీ దేవిగా శక్తి స్వరూపిణి అవతరించి ఆ రాక్షసుడిని అంతమొందించడం పురాణాల్లో ఉంది. అంతటి గొప్ప శక్తి వారిలో ఉంది కాబట్టే సృష్టి మొత్తం వారి పేరునే ఉందని మనం నమ్ముతాం. నేను జనసేన పార్టీ మహిళా విభాగానికి పేరు పెట్టాల్సి వచ్చినప్పుడు పోరాట పటిమకు నిదర్శనంగా నిలిచే ఝాన్సీ లక్ష్మీ బాయి పేరు ఎంచుకున్నాను. కేవలం రాజకీయల కోసమే కాకుండా అవసరం అయితే ప్రజల గురించి, పార్టీ గురించి పోరాడేందుకు ముందు వరుసలో మహిళలు ఉండాలనే స్ఫూర్తితోనే ఈ పేరు పెట్టాను. సమాజంలో బలమైన మార్పు మహిళలతోనే సాధ్యం. నాకు చిన్నప్పుడు ఏదైనా విషయంలో భయం కలిగినప్పుడు కూడా అమ్మ చెప్పిన ధైర్యం ఎప్పటికీ గుర్తుంటుంది. సగటు భారతీయ సమాజంలో మహిళలు చెప్పే ధైర్యం ముందుకు నడిపించే ఆయుధంగా పని చేస్తుంది. ఎన్.డి.ఎ. ప్రభుత్వం కూడా చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇంతటి గొప్ప పుస్తకాన్ని రాసిన శ్రీమతి లక్ష్మీ పురి గారు కూడా తన జీవితాన్ని పుస్తక రూపం చేస్తే ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు, పుస్తక రచయిత్రి శ్రీమతి లక్ష్మీ ముర్డేశ్వర్ పురి గారు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారు, అవనిగడ్డ శాసన సభ్యులు శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారు, పుస్తక అనువాదకర్త శ్రీ ఎ. కృష్ణారావు గారు, రచయిత్రి శ్రీమతి కుప్పిలి పద్మ గారు, ఎమ్మెస్కో పబ్లిషర్స్ అధినేత శ్రీ విజయ్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188